Follow: @ANNTELUGU

14-02-2025

# మహా పత్రిక

ANN తెలుగు

శుక్రవారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 74 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM

టూర్ న్యూస్

## పింక్‌బుక్‌లో రాస్తున్నం



- అధికారంలోకి వచ్చాక ఇంతకింత చెల్లిస్తాం
- కాంగ్రెస్ సర్కారుకు ఎమ్మెల్సీ కవిత వార్నింగ్

03

## కమల్ హాసన్‌తో డీసీఎం భేటీ!



- 2024 ఎన్నికల ఒప్పందంలో భాగంగా కమల్‌కు రాజ్యసభ సీటు
- మర్యాదపూర్వకంగా కలిసిన ఉదయనిధి స్టాలిన్

07

## ప్రభాస్‌తో కలిసి నటించాలని అనుకుంటున్నారా?..



- కొత్త నటీనటుల కోసం స్పిరిట్ మూవీ యూనిట్ ప్రకటన
- గతంలో ఫిలిం లేదా థియేటర్ బ్యాక్‌గ్రౌండ్ ఉన్నవాళ్లు మాత్రమే ఇందుకు అర్హులు

08






## జడ్జిపై చెప్పు విసిరిన ముద్దాయి

- రంగారెడ్డి జిల్లా కోర్టులో ఘటన
- పోక్సో కేసులో ఒక వ్యక్తికి జీవితఖైదు
- తనను దోషిగా ప్రకటించడాన్ని జీర్ణించుకోలేక చెప్పు విసిరిన వైనం
- నేరస్తుడిని చితకబాదిన న్యాయవాదులు

వివరాలు 2లో



## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లికి పోలీసుల నోటీసులు

- ఫాంహౌజ్‌లో క్యాసినో, కోడిపందేలు
- ఆ ఫాంహౌజ్ నాదే కానీ నిర్వహించింది నేను కాదు
- క్లారిటీ ఇచ్చిన ఎమ్మెల్సీ

వివరాలు 2లో



# ఏఐ హబ్‌గా మారనున్న హైదరాబాద్

## రాష్ట్ర ప్రభుత్వంతో గూగుల్, మైక్రోసాఫ్ట్ ఎంఓయూలు

## భవిష్యత్తు ఏఐదే- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, మహా:** ఐటీ పరంగా అభివృద్ధి చెందిన హైదరాబాద్ త్వరలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లోనూ అదరగొట్టబోతోంది. రాబోయే రోజుల్లో ఎంతో కీలకం కానున్న ఏఐ సాంకేతికను అభివృద్ధి పరిచే విషయంలో రాష్ట్ర ప్రభుత్వ విజన్ కు రెండు అంతర్జాతీయ సంస్థలు తమ సహకారం అందించేందుకు ముందుకు వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే ఏఐ సిటీలో భాగస్వామ్యం కావడానికి రెండు ప్రతిష్టాత్మక సంస్థలు ముందుకొచ్చాయి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. టెక్ దిగ్గజాలైన మైక్రోసాఫ్ట్, గూగుల్ సంస్థలు హైదరాబాద్‌లో తమ ఏఐ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో గూగుల్, మైక్రోసాఫ్ట్ ప్రతినిధుల బృందం వేర్వేరుగా ఎంఓయూలు కుదుర్చుకున్నాయి.

**హైదరాబాద్‌లో గూగుల్ ఏఐ కేంద్రం**

హైదరాబాద్ సిటీలో ఏఐ కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్టు గూగుల్ ప్రకటించింది. ఈ మేరకు ఆ సంస్థ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం చేసుకుంది. టీహబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో గూగుల్ ప్రతినిధులు ఎంఓయూ కుదుర్చుకున్నారు. కృత్రిమ మేధ అంకుర పరిశ్రమలకు గూగుల్ తోడ్పాటునందించనుంది. విద్య, వ్యవసాయం, రవాణా రంగం, ప్రభుత్వ డిజిటల్ కార్యకలాపాలకు గూగుల్ ఏఐ కేంద్రం సహకరిస్తుందని ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు.

**భవిష్యత్తు ఏఐదే- సీఎం రేవంత్ రెడ్డి**

భవిష్యత్తు ఇక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దేనని అన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. మైక్రోసాఫ్ట్ విస్తరణతో యువతకు మరిన్ని ఉద్యోగాలు లభించనున్నాయని తెలిపారు.

మిగతా 3లో

### హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సెంటర్

హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలిలో మైక్రోసాఫ్ట్ కొత్త క్యాంపస్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా మార్చడంలో మైక్రోసాఫ్ట్ సహకారాన్ని సీఎం కొనియాడారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఏఐ సెంటర్ ఏర్పాటుకు సంస్థ ప్రతినిధులతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. అంతర్జాతీయ స్థాయి కంపెనీలైన మైక్రోసాఫ్ట్, గూగుల్‌లు ఏఐ సిటీలో కృత్రిమ మేధ కేంద్రాల ఏర్పాటుకు ముందుకు రావడంతో వాటిని ఆదర్శంగా తీసుకొన్ని అంకుర పరిశ్రమలతో పాటు ఇతర పెద్ద కంపెనీలు పెట్టుబడులకు ముందుకు వస్తాయని ప్రభుత్వం ఆశాభావంతో ఉంది.






## తెలంగాణ అప్పుల్లో కూరుకుపోయింది

### రాజ్యసభలో నిర్మలా సీతారామన్

**మహా:** తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రాజ్యసభలో కీలక వ్యాఖ్యలు చేశారు. విభజనకు ముందు తెలంగాణ మిగులు బడ్జెట్ రాష్ట్రంగా ఉండేదని, ఇప్పుడు అప్పుల్లో కూరుకుపోయిందని వెల్లడించారు. తమ ప్రభుత్వం ఏ రాష్ట్రం పట్ల వివక్ష చూపడం లేదని ఆమె స్పష్టం చేశారు.

వివరాలు 7లో



## 19న తెలంగాణ భవన్‌కు కేసీఆర్

### విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం

బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలకు నిర్ణయం

వివరాలు 3లో

## మినీ మేడారం జాతరకు పోటెత్తిన భక్త జనం

### భారీ ఏర్పాట్లు చేసిన రాష్ట్ర ప్రభుత్వం

- వచ్చే మహా జాతరకు మాస్టర్ ప్లాన్ సిద్ధం
- వన దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన మంత్రి సీతక్క

**మహా :** రాష్ట్ర ప్రజలకు వన దేవతలు శ్రీ సమ్మక్క సారలమ్మ దీవెనలు ఆశీర్వాదాలు ఉండాలని మంత్రి సీతక్క అన్నారు. గురువారం తాడ్వాయి మండలం లోని మినీ మేడారం సందర్భంగా వన దేవతలకు మొక్కులు చెల్లించిన అనంతరం సీతక్క మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మినీ మేడారం జాతరకు అన్ని ఏర్పాటు చేసిందని, భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా డ్రింకింగ్ వాటర్ మరియు క్యూ లైన్లో భక్తులకు ఇబ్బందులు లేకుండా చేశామని, ఎప్పటికప్పుడు అధికారులు జాతర పై దృష్టి పెట్టి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తున్నారన్నారు. ఈ మినీ మేడారం జాతరకు ఇప్పటికే సుమారు 6 లక్షల మంది భక్తులు తల్లులకు మొక్కులు చెల్లించారన్నారు.

మిగతా 2లో





## ముస్లింలను బీసీలలో చేర్చేస్తే ఒప్పుకునేది లేదు

- ఓడిపోతామనే భయంతోనే స్థానిక ఎన్నికలు వాయిదా
- మార్చిలోగా గ్రామాలకు ఎన్నికలు నిర్వహించకపోతే కేంద్ర నిధులు ఆగిపోతాయి
- రాజ్యాంగాన్ని చేసిన వారే విస్మరిస్తే ఎలా
- కేంద్ర మంత్రి బండి సంజయ్

02

## ఉదండాపూర్ పంపిణీలో భారీ అక్రమాలు

### అక్రమార్కుల ఖాతాల్లోకి మళ్లిన కోట్ల రూపాయలు

బీఆర్ఎస్ నేతలు సర్వే ఎందుకు వద్దంటున్నారు

స్వార్థంతోనే సర్వేను అడ్డుకుంటున్న బీఆర్ఎస్ నేతలు

ప్రాజెక్టు పనులను అడ్డుకుంటే సహించేది లేదు

ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**మహా :** ఉదండాపూర్ రిజ్వాయర్ లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు భూ పరిహారం చెల్లింపులోనూ, పునరావాసం ప్యాకేజీ ఇవ్వడంలోనూ జరిగిన అక్రమాలపై అధికారులు మరోసారి పునర్విచారణ జరిపించాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి డిమాండ్ చేసారు. బీఆర్ఎస్ నేతలు తాము చేసిన అక్రమాలు బయటపడతాయన్న భయంతోనే ఉదండాపూర్ లో సర్వే జరగకుండా అడ్డుకుంటున్నారని విమర్శించారు. తమ స్వలాభం కోసం ప్రాజెక్టు పనులను అడ్డుకుంటే సహించేది లేదని హెచ్చరించారు. ఉదండాపూర్ కు చెందిన పలువురు నిర్వాసితులు గురువారం ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిని కలిసి భూ పరిహారం పంపిణీలో జరిగిన అక్రమాలపై ఫిర్యాదు చేసారు.

మిగతా 2లో

## హెచ్‌ఎండీఏ విస్తరణ

- ట్రిబుల్ ఆర్ దాటనున్న పరిధి
- కొత్తగా చేరిన పలు మండలాలు
- హెచ్‌ఎండీఏలో పరిధి 13 వేల చదరపు కి.మీ.లు
- చేరిన మండలాలు 106కు పెంపు

02

## కల్వకుర్తిలో ఎంపీ, ఎమ్మెల్యేకు నిరసన సెగ

### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీ మల్లు రవి చేదు అనుభవం

హామీలపై నిలదీసిన గ్రామస్థులు.. పోలీసులు, స్థానికులకు తోపులాట

**మహా :** రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండల పరిధిలోని గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు వచ్చిన కల్వకుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీ మల్లు రవికి నిరసన సెగ తగిలింది. వాగుపై వంతెన నిర్మిస్తామని ఎన్నికలకు ముందు, ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారని హామీ ఇచ్చారని, ఆ హామీ ఏమైంది సారు అంటూ స్థానిక మహిళలు ప్రజా ప్రతినిధులను నిలదీశారు.

మిగతా 2లో



## కల్వకుర్తిలో ఎంపీ, ఎమ్మెల్యేకు నిరసన సెగ



(మొదటిపేజీ తరువాయి)

రైతుబంధు ఇస్తలేరని, మహిళలకు రూ.2500 ఇస్తలేరని, రుణమాఫీ కాలేదని ఇచ్చిన జామీలేవీ నెరవేర్చకుడా ఎందుకు ఎందుకు వచ్చారంటూ నిలదీయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. దీంతో పోలీసులు స్థానికులకు నచ్చచెప్పి ప్రజా ప్రతినిధులను అక్కడి సురక్షితంగా పంపించారు. తర్వాత వీరిద్దరూ ఇర్విన్ గ్రామానికి చేరుకున్నాఅక్కడా ఇదే పరిస్థితి ఎదురైంది. ఇర్విన్ గ్రామాన్ని మండల కేంద్రం చేయాలంటూ, ఇర్విన్ రిజర్వాయర్‌ను రద్దు చేయాలంటూ ప్లకార్డులతో స్థానికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులకు, స్థానికులకు మధ్య తోపులాట జరిగింది. చ్ివరకు అక్కడి నుంచి పోలీసులు ప్రజా ప్రతినిధులను సురక్షితంగా పంపించి వేయడంతో పరిస్థితి ప్రశాంతంగా మారింది.

## జడ్జిపై చెప్పు విసిరిన ముద్దాయి

**రంగారెడ్డి జిల్లా కోర్టులో ఘటన.. పోక్సో కేసులో ఒక వ్యక్తికి జీవితఖైదు**

**తనను దోషిగా ప్రకటించడాన్ని జీర్ణించుకోలేక చెప్పు విసిరిన వైనం**

**నేరస్తుడిని చితకబాదిన న్యాయవాదులు**



**మహా:** హైదరాబాద్ లోని రంగారెడ్డి జిల్లా కోర్టులో ఊహించని పరిణామం చోటు చేసుకుంది. జీవిత ఖైదు పడిన ఓ నేరస్తుడు కోపం తట్టుకోలేక జడ్జి పట్ల దురుసుగా ప్రవర్తించాడు. పోక్సో కోర్టు న్యాయమూర్తిపై చెప్పు విసిరాడు. పోక్సో కేసులో తనను జడ్జి దోషిగా ప్రకటించడంతో జీర్ణించుకోలేకపోయాడు. జడ్జిపై చెప్పు విసిరాడు. జరిగిన ఘటనతో అక్కడున్న వారంతా షాక్‌కు గురయ్యారు. కోర్టులో ఉన్న న్యాయవాదులు నేరస్తుడిని పట్టుకుని చితకబాదారు. అనంతరం పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

## మినీ మేడారం జాతరకు పోటెత్తిన భక్త జనం

(మొదటిపేజీ తరువాయి)



ఇంకా రెండు రోజుల పాటు సాగే తెలంగాణ కుంభమేళ మినీ మేడారం జాతరకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి భక్తులకు ఇబ్బందులు లేకుండా బస్ సౌకర్యం కల్పించడం మరుగుదొడ్ల నిర్మాణం జంపన్న వాగు ఒడ్డున స్నాన ఘట్టాలు ఏర్పాటు చేశామని మంత్రి సీతక్క తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జీ ఆత్రం సుగుణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బాణోత్ రవి చందర్ తో పాటు పూజారులు,అధికారులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఉదండాపూర్ పరిహారంలో పంపిణీలో భారీ అక్రమాలు

(మొదటిపేజీ తరువాయి)





ఈ విషయంగా అధికారులు కలిసి ఎన్నిసార్లు మొర పెట్టుకున్న ప్రయోజనం లేదని వారు ఆవేదన వ్యక్తం చేసారు. నిర్వాసితులు ఈ అక్రమాలకు సంబంధించిన పలు ఆధారాలను కూడా చూపించడంతో ఈ విషయంగా అనిరుధ్ రెడ్డి స్పందించారు. ఉదండాపూర్ రిజర్వాయర్ లో ముంపునకు గురయ్యే భూములకు పరిహారం చెల్లించడంలో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని చెప్పారు. భూమి ఒకరిది అయితే దానికి సంబంధించిన పరిహారం ఇంకొకరి ఖాతాల్లోకి జమ చేసారని ఈ కారణంగా నిజమైన బాధితులు పరిహారం కోసం ఇప్పటికీ అధికారుల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. ధరణిలో పేర్లు, పట్టా పాసు పుస్తకాలు ఒకరి పేరిట ఉంటే దానికి సంబంధించిన పరిహారాలు ఇంకొకరి పేరిట జమ చేసారన్నారు. భూమి ఒకరిదైతే పరిహారాలు ఇంకొకరి చెల్లించిన సంఘటనలు అనేకం జరిగాయని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ గైరాన్ భూములను కూడా పట్టా భూములుగా చూపించి పరిహారాలు దండుకున్నారని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు ఈ విధంగా కోట్లాదిరుపాయల ప్రభుత్వ సొమ్మును దిగమింగారని ఆరోపించారు. గైరాన్ భూములకు చెందిన పరిహారాలు బీఆర్ఎస్ నేతల ఖాతాల్లోకి జమ చేసారని చెప్పారు. బీఆర్ఎస్ నాయకులతో పాటుగా అప్పట్లో ఉన్న ఎమ్మార్వో, ఆర్ఐ కూడా అక్రమార్కులకు సహకరించి ప్రభుత్వ సొమ్మును దోచిపెట్టారని అనిరుధ్ రెడ్డి దుయ్యబట్టారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి సంబంధించి తాండాలు, వల్లూరు గ్రామాల్లో సర్వే పూర్తి కాగా ప్రస్తుతం ఉదండాపూర్ లో ఈ సర్వే జరగకుండా బీఆర్ఎస్ నాయకులు అడ్డుకుంటున్నారని విమర్శించారు. ఉదండాపూర్ లో బినామీ వ్యక్తుల పేర్లు చేర్చి ప్రభుత్వ సొమ్మును కొల్లగొట్టాలని బీఆర్ఎస్ నాయకులు చేసిన కుట్రలు బయటపడతాయనే ఉద్దేశ్యంతోనే విచారణ జరగకుండా అడ్డుకుంటున్నారని అనిరుధ్ రెడ్డి ఆరోపించారు. ఉదండాపూర్ పరిహారం పంపిణీలో జరిగిన అక్రమాలను గురించి తాను అసెంబ్లీలో కూడా లేవనెత్తుతానని వెల్లడించారు. పునరావాసం ప్యాకేజీకి సంబంధించి పరిహారం పెంపు కోసం తాను కృషి చేస్తున్నానని చెప్పారు. అయితే బీఆర్ఎస్ నేతలు ఈ విషయాన్ని కప్పిపుచ్చి ప్రాజెక్టు పనులను అడ్డుకోవాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఉదండాపూర్ భూ పరిహారం పంపిణీలోజరిగిన అక్రమాలపై తక్షణం పుర్విచారణ చేయాలని డిమాండ్ చేసారు. ఈ అక్రమాలకు ఊతమిచ్చిన అప్పటి ఎమ్మార్వో, ఆర్ఐల పాత్రపై కూడా విచారణ చేయాలని కోరారు. ఈ అక్రమాలకు పాల్పడింది ఎంతటి వారైనా వారిపై చర్యలు తీసుకోవాలని, నిజమైన బాధితులకు న్యాయం చేయాలని అనిరుధ్ రెడ్డి అధికారులను కోరారు.

# హెచ్ఎండీఏ విస్తరణ

**ట్రిబుల్ ఆర్ దాటనున్న పరిధి**

- కొత్తగా చేరిన పలు మండలాలు
- హెచ్ఎండీఏలో పరిధి 13 వేల చదరపు కి,మీ.లు
- చేరిన మండలాలు 106కు పెంపు







**మహా :** హైదరాబాద్ మెట్రో డవలప్ మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) పరిధిని మరింత విస్తరించేందుకు రేవంత్ సర్కార్ సిద్ధమైంది. ప్రస్తుతం హెచ్ఎండీఏ పరిధిలో 74 మండలాలు ఉండగా కొత్తగా మరో 32 మండలాలను కూడా చేర్చేందుకు సిద్ధమైంది. రీజినల్ రింగు రోడ్డు ఆవల 5 కి.మీ మేర పరిధిని విస్తరించనున్నారు. ఈ మేరకు ప్రతిపాదనలను అధికారులు సిద్ధంచశారు. త్వరలోనే కేబినెట్ లో చర్చించి ఆమోదముద్ర వేయనున్నారు. హైదరాబాద్ నగరం వేగంగా అభివృద్ధి చెందుతోంది. కొత్తగా దాదాపు 15 వేల ఎకరాల్లో ఫోర్త్ సిటీ నిర్మించేందుకు రేవంత్ సర్కార్ సిద్ధమైంది. ప్రస్తుతం హైదరాబాద్ చుట్టూ ఉన్న ఔటర్ రింగు రోడ్డుకు సుమారు 40 కి.మీ దూరంతో రీజినల్ రింగు రోడ్డును నిర్మిస్తున్నారు. ఆర్ఆర్ఆర్ తెలంగాణ సూపర్ గేమ్ ఛేంజర్ అని ప్రభుత్వం చెబుతోంది. ఈ రోడ్డు పూర్తయితే సగం తెలంగాణ అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. హైదరాబాద్ మహా నగర విస్తరణపై ఫోకస్ పెట్టిన తెలంగాణ ప్రభుత్వం హెచ్ఎండీఏ పరిధిని కూడా పెంచాలని భావిస్తోంది. ప్రస్తుతం హెచ్ఎండీఏ పరిధి 7,257 చదరపు కిలోమీటర్లు ఉండగా.. 13 వేల చదరపు కి.మీ పెంచాలని సర్కార్ యోచిస్తోంది. ఆర్ఆర్ఆర్ ఆవల 5 కి.మీ పరిధి వరకు విస్తరించాలని ప్లాన్ చేస్తోంది. హెచ్ఎండీఏలోకి కొత్తగా 32 మండలాలు, పలు గ్రామాలను చేర్చాలనుకుంటుంది. కొత్త జిల్లాల ఏర్పాటుకు ముందు హెచ్ఎండీఏ పరిధిలో హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ, మెదక్ జిల్లాల్లోని పలు మండలాలు ఉండేవి. జిల్లాల ఏర్పాటు తర్వాత కొత్తగా.. యాదాద్రి, వికారాబాద్, మేడ్చల్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాలు కలిసాయి. మొత్తం 74 మండలాలు, 1,000 గ్రామ పంచాయతీలు, 8 కార్పొరేషన్లు, 38 మున్సిపాలిటీలకు హెచ్ఎండీఏ పరిధి పెరిగింది. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని హెచ్ఎండీఏను మరింత విస్తరించాలని ప్రభుత్వం భావిస్తోంది. కొత్తగా 32 మండలాలను కలిపేందుకు కసరత్తు చేస్తోంది. దీంతో ప్రస్తుతం 74 మండలాల పరిధిలో ఉన్న హెచ్ఎండీఏ 106 మండలాలకు చేరనుంది. ఈ మేరకు ప్రతిపాదనలు సిద్ధం కాగా.. త్వరలోనే బోర్డు, మంత్రివర్గంలో చర్చించి ఆమోదం తెలపనున్నారు. ఆర్ఆర్ఆర్ ఏర్పాటుతో ఆయా ప్రాంతాల్లో భూముల ధరలకు రెక్కలు రాగా. హెచ్ఎండీఏ పరిధి విస్తరణతో ఆయా జిల్లాల్లోనూ రియల్ఎస్టేట్ మరింత పుంజుకోనుంది.

**కొత్తగా చేర్చే ప్రతిపాదితమండలాలు ఇవే...**

రంగారెడ్డి జిల్లాలో మాడుగుల, కడ్తాల్, తలకొండపల్లి, ఆమనగల్, కేశంపేట యాదాద్రి జిల్లాలోని రాజపేట, యాదగిరిగుట్ట, తుర్కపల్లి, సంస్థాన్ నారాయణపురం, వలిగొండ నల్లగొండ జిల్లాలోని మర్రిగూడ, నాంపల్లి, చండూరు, మునుగోడు, చింతపల్లి మండలాల్లో కొన్ని గ్రామాలు నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలంలోని పలు గ్రామాలు మహబూబ్‌నగర్ జిల్లా రాజాపూర్, నవాబ్‌పేట, బాలానగర్ మండలాల్లోని మరికొన్ని గ్రామాలు సిద్దిపేట జిల్లాలోని జగదేవ్‌పూర్, గజ్వేల్, రాయపోల్ మెదక్ జిల్లాలోని మాసాయిపేట సంగారెడ్డి జిల్లాలోని కొండాపూర్, సదాశివపేట, చౌటకూర్ వికారాబాద్ జిల్లాలోని నవాబ్‌పేట, పరిగి, వికారాబాద్, మోమిన్‌పేట, పూడూరు మండలాల్లోని కొన్ని గ్రామాలున్నాయి

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లికి పోలీసుల నోటీసులు

**ఫామ్‌హౌస్‌లో కోడి పందేలు, క్యాసినో**

**ఆ ఫాంహౌజ్ నాదే కానీ నిర్వహించింది నేను కాదు.. క్లారిటీ ఇచ్చిన ఎమ్మెల్సీ**





**మహా :** మొయినాబాద్ పరిధిలోని తొల్కట్టలో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి చెందిన ఫామ్‌హౌస్‌లో పెద్ద ఎత్తున కోడి పందేలు నిర్వహిస్తుండటం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఈ కోడిపందేల గురించి సమాచారం అందగా దాడులు నిర్వహించిన పోలీసులు మొత్తం 64 మందిని అదుపులోకి తీసుకున్నారు. కాగా ఈ ఘటనపై కేసు నమోదు చేసిన మొయినాబాద్ పోలీసులు గురువారం ఫామ్‌హౌజ్ యజమాని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి నోటీసులు అందజేశారు. పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఇంటికి వెళ్ళిన పోలీసులు ఆయనను వ్యక్తిగతంగా కలిసి నోటీసులను అందజేశారు. నాలుగు రోజుల్లోగా ఫాంహౌజ్ కు సంబంధించిన లీజు వివరాలు, లీజు ఒప్పంద పత్రాలను సమర్పించాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో కోడి పందేలు, నోటీసులపై ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి స్పందించారు.

కోడి పందేలు నిర్వహించిన ఫామ్‌హౌజ్ తనదేనని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. అయితే కోడి పందేలతో మాత్రం తనకు ఎటువంటి సంబంధం లేదని చెప్పుకొచ్చారు. రమేష్ అనే వ్యక్తికి ఫామ్‌హౌజ్‌ను లీజుకు ఇచ్చినట్టు తెలిపారు. కానీ.. రమేష్ ఇంకో వ్యక్తికి లీజుకు ఇచ్చాడని, ఆ విషయం తనకు తెలియదని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆ ఫామ్‌హౌజ్‌కు వెళ్లి సుమారు ఎనిమిదేళ్లకు పైగానే అయ్యిందని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. లీజుకు సంబంధించిన డాక్యుమెంట్లను కూడా పోలీసులకు అందజేసినట్టు ఎమ్మెల్సీ పోచంపల్లి తెలిపారు. పోలీసుల విచారణకు హాజరవుతానని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లోని కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలానికి చెందిన వ్యాపారి భూపతిరాజు, శివకుమార్ వర్మ అలియాస్ గబ్బర్‌సింగ్ పందేలు నిర్వహించినట్లుగా పోలీసుల విచారణలో తేలింది అయితే.. తోల్కట్ట గ్రామంలోని సర్వే నెంబర్ 165/ఎ లో ఉన్న ఫామ్‌హౌస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి చెందినదే కావటంతో కోడి పందేల వివాదంలో పోలీసులు ఆయననే నిందితునిగా చేర్చారు. ఫామ్‌హౌస్‌పై దాడిలో మొత్తం 64 మందిని అదుపులోకి తీసుకోగా ఇందులో నిర్వాహకులు భూపతి రాజు, శివకుమార్‌ని కూడా అరెస్ట్ చేశారు. ఫామ్‌హౌస్‌పై పోలీసులు చేసిన దాడిలో 30 లక్షల రూపాయల నగదు, 55 లగ్జరీ కార్లు, 86 పందెం కోళ్లు, బెట్టింగ్ కాయిన్స్, పేకాట కార్డ్స్, పందెం కోళ్ల కోసం వాడే 46 కోడి కత్తులను ఎస్ఓటీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ వారందరికీ పోలీసులు నోటీసులు ఇచ్చి పంపించేశారు. యూపీఐ ట్రాన్సక్షన్ల కోసం ఆర్గనైజర్లు స్కానర్లు వినియోగించినట్లు పోలీసులు తేల్చారు. యూపీఐ ద్వారా భారీగా లావాదేవీలు జరిగినట్టు గుర్తించారు.



## బీఆర్ఎస్‌కు భారీ డ్యామేజ్!

**వరుస వివాదాల్లో కేటీఆర్ సన్నిహితులు**

**తాజాగా పోచలంపల్లి శ్రీనివాస్‌రెడ్డికి నోటీసులు**

**గులాబీ దళంలో అయోమయం**

**మహా, హైదరాబాద్:** బీఆర్ఎస్ హయాంలో అనేక అక్రమాలు జరిగాయనే ఆరోపణలు వెల్లువెత్తుతుండగా తాజాగా కోడిపందేల వ్యవహారం ఆ పార్టీకి తలనొప్పిగా మారింది. అసలే అధికారం కోల్పోయి గడ్డు పరిస్థితుల్లో ఉన్న బీఆర్ఎస్ పార్టీకి ఆ పార్టీ నేతలపై వస్తున్న ఆరోపణలు ఇప్పుడు మరింత చిక్కుల్లో పడేస్తున్నాయి. ఫోన్ ట్యాపింగ్ కేసులో తీగ లాగితే డొంకంతా కదులుతుండగా.. మరోపక్క తోల్‌కట్ట ఫామ్ హౌస్ వ్యవహారంలో ఎలాంటి సంచలనాలు వెలుగు చూడబోతున్నాయనేది ఉత్కంఠ రేపుతున్నది.

**అందరూ కేటీఆర్ సన్నిహితులే..**

రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ లోని ఫామ్ హౌస్‌లో కోడి పందేలు, క్యాసినో కేసు వ్యవహారంలో ఆ పార్టీ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి కి గురువారం పోలీసులు నోటీసులు జారీ చేశారు. విచారణకు హాజరుకావాలని ఆదేశించారు. అయితే ఈ కేసులో ఇప్పటికే ఏ1గా ఉన్న భూపతిరాజు శివకుమార్ అలియాస్ గబ్బర్ సింగ్ కేటీఆర్‌కు అత్యంత సన్నిహితుడు అనే ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా చర్చ జరుగుతోంది. మరోవైపు అత్యంత సన్నిహితుడిగా పేరున్న ఎమ్మెల్సీ పోచంపల్లికి సైతం తాజాగా పోలీసులు నోటీసులు ఇవ్వడం దుమారం రేపుతోంది. ఇటీవలే కేటీఆర్ బామ్మర్ది జన్వాడ ఫామ్‌హౌస్‌లో రేవ్ పార్టీ నిర్వహించారనే అభియోగాలు రాష్ట్రంలో సంచలనం రేపిన సంగతి తెలిసిందే. ఇంతలో ఇప్పుడు కేటీఆర్ సన్నిహితుడు పోచంపల్లి శ్రీనివాస్రెడ్డికి పోలీసులు నోటీసులు జారీ చేయడంతో బీఆర్ఎస్ పార్టీకి మరో మచ్చ అంటుకుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**పోలీసుల చేతిలో పక్కా ఆధారాలు**

మొయినాబాద్ మండలం తోల్‌కట్టలో గ్యాంబ్లింగ్‌కు అడ్డాగా మారిన ఫామ్ హౌస్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డికి చెందినదిగా తెలుస్తోంది. సర్వే నంబర్ 165లో 11 ఎకరాలకు పైగా భూమిని అప్పట్లో చెన్నకేశవులు. అనే వ్యక్తి నుంచి పోచంపల్లి కొనుగోలు చేసినట్లు రెవెన్యూ రికార్డులను బట్టి స్పష్టం అవుతోంది. అయితే ఆ ఫామ్ హౌస్‌ను పోచంపల్లి నుంచి శివకుమార్ అనే వ్యక్తి లీజుకు తీసుకుని కోడిపందేలు, క్యాసినో వంటి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చినట్లు సమాచారం. అయితే ఈ ఫామ్ హౌస్‌ను పోచంపల్లి లీజుకు ఇచ్చానని చెబుతున్నా పోలీసులు తమ విచారణలో పక్కా ఆధారాలు సేకరించినట్లు తెలుస్తోంది. దాదాపు రెండేళ్లుగా ఇక్కడ కోడిపందేలు, క్యాసినో నిర్వహిస్తున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

# ముస్లింలను బీసీలలో చేరిస్తే ఒప్పుకునేది లేదు

- ఓడిపోతామనే భయంతోనే స్థానిక ఎన్నికలు వాయిదా
- మార్చిలోగా గ్రామాలకు ఎన్నికలు నిర్వహించకపోతే కేంద్ర నిధులు ఆగిపోతాయి
- రాజ్యాంగాన్ని చేసిన వారే విస్మరిస్తే ఎలా
- కేంద్ర మంత్రి బండి సంజయ్



**మహా :** ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న రేవంత్ రెడ్డి స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే ఓడిపాతామనే భయంతోనే స్థానిక ఎన్నికలను వాయిదా వేస్తున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. బీసీ జాబితాలో ముస్లింలను చేర్పిస్తే ఎట్టి పరిస్థితులలో ఆమోదించే ప్రసక్తేలేదన్నారు. మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని స్పష్టం చేశారు. ఈ విషయం తెలిసి కూడా కేంద్ర ప్రభుత్వంపై నెట్టాలనుకోవడం రేవంత్ ప్రభుత్వ మూర్ఖత్వమని విమర్శించారు. బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలనే చిత్తశుద్ధి రేవంత్ ప్రభుత్వానికి లేదని తేటతెల్లమైందన్నారు. కరీంనగర్‌లో బీజేపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ , బీసీల్లో ముస్లింలను చేర్చడం వల్ల బీసీలకు దక్కాల్సిన రిజర్వేషన్లు దక్కకుండా పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు మరింత అన్యాయం చేస్తోందని ధ్వజమెత్తారు. ముస్లింలను బీసీల్లో కలిపితే హిందూ సమాజమంతా తిరగబడటం ఖాయమని హెచ్చరించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పడం తథ్యమని వార్నింగ్ ఇచ్చారు. కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే బీసీ జాబితాలో నుంచి ముస్లింలను తొలగించాల్సిందేనని అన్నారు. ఎన్నికల హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాల్సిందేనని తేల్చి చెప్పారు.రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట తప్పుతూ బీసీలను నిండా ముంచుతున్నారని మండిపడ్డారు. బీసీలంతా కాంగ్రెస్ మోసాలను గుర్తించాలని చెప్పారు. స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే దమ్ము కాంగ్రెస్‌కు లేదని అన్నారు. మార్చిలోపు స్థానిక ఎన్నికలు నిర్వహించకపోతే తెలంగాణకు నష్టమని తెలీదా? అని ప్రశ్నించారు.

15వ గ్రాంట్స్ కమిషన్ నిధులు ఆగిపోతాయని తెలిసి కూడా జాప్యం చేస్తారా అని నిలదీశారు. ఇప్పటికే రెండు దఫాలుగా నిధులు రాలేదని చెప్పారు. 73, 74వ రాజ్యాంగ సవరణలను ఉల్లంఘిస్తున్నారని విమర్శించారు. స్థానిక సంస్థలకు ఐదేళ్లకోసారి తప్పనిసరిగా ఎన్నికలు నిర్వహించాలని రాజ్యాంగం చెబుతోందని గుర్తుచేశారు. మీరు ఆమోదించిన రాజ్యాంగాన్ని మీరే అవమానిస్తారా? అని ప్రశ్నించారు. రాజ్యాంగ పుస్తకాన్ని పట్టుకుని తిరగడం కాదు.... రాజ్యాంగాన్ని అమలయ్యేలా చూడాలని హితవు పలికారు. సర్పంచ్ లేకుంటే గ్రామసభలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు జరిగేదెలా? అని ప్రశ్నించారు. గ్రామాల్లో పూర్తిగా అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడుతున్నా పట్టించుకోరా? అని నిలదీశారు. ఓడిపోతామనే భయంతోనే రేవంత్ ప్రభుత్వం స్థానిక ఎన్నికలు నిర్వహించడం లేదని బండి సంజయ్ విమర్శించారు.

## ఏఐ హబ్‌గా మారనున్న హైదరాబాద్



(మొదటిపేజీ తరువాయి)

హైదరాబాద్ లో మరో కొత్త మైక్రోసాఫ్ట్ ఫెసిలిటీని ప్రారంభించడం మనందరికీ గర్వకారణమని ముఖ్యమంత్రి అన్నారు. హైదరాబాద్ జర్నీలో ఇదొక మైలురాయిగా వర్ణించారు. మైక్రోసాఫ్ట్‌హైదరాబాద్ మధ్య సుదీర్ఘ భాగస్వామ్యం ఉందన్నారు . మైక్రోసాఫ్ట్ ఇండియా ఇటీవలే 25 ఏళ్లు పూర్తి చేసుకుందన్నారు. మీరు హైదరాబాద్ నుంచి గ్లోబల్ ఇన్నోవేషన్, ఇంపాక్ట్ క్రియేట్ చేశారని తెలిపారు. మైక్రోసాఫ్ట్ విస్తరణతో యువతకు మరిన్ని ఉద్యోగాలు లభించనున్నాయని వివరించారు. మైక్రోసాఫ్ట్ నూతన భవనం ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. యువతకు మరింత సాధికారత కల్పిస్తుందని చెప్పడానికి తాను సంతోషిస్తున్నట్లు తెలిపారు సీఎం. మైక్రోసాఫ్ట్ తెలంగాణ ప్రభుత్వం ఇప్పుడు ఏఐ ఫౌండేషన్ అకాడమీతో కూడిన అడ్వాంట తెలంగాణ ను ప్రారంభించడంలో భాగస్వాములుగా ఉన్నామని గుర్తు చేశారు. ఈ భాగస్వామ్యంతో తెలంగాణలో మైక్రోసాఫ్ట్ 500 ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యను ప్రవేశపెట్టడంతో పాటు గవర్నెన్స్ అండ్ పబ్లిక్ సర్వీసెస్ కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించనున్నాయని తెలిపారు. ఈ పెట్టుబడి మా స్టార్టప్ ఎకో సిస్టమ్ బలోపేతం చేయడంతో పాటు మెంటార్షిప్, ఏఐ టూల్స్, గ్లోబల్ నెట్వర్క్ యాక్సెస్ ను ఇస్తుందన్నారు. తమ ప్రభుత్వ సహకారంతో మైక్రోసాఫ్ట్ ఏఐ సెంటర్ ఏర్పాటు చేస్తున్నందుకు గర్వంగా ఉందని చెప్పుకొచ్చారు. ఈ కేంద్రం ఏఐ నాలెడ్జ్ హబ్ సహా క్లౌడ్ ఆధారిత ఏఐ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తుందన్నారు. తెలంగాణపై నమ్మకం ఉంచిన మైక్రోసాఫ్ట్ లీడర్ షిప్ టీమ్ కు ధన్యవాదాలు తెలిపారు. ఆవిష్కరణల పట్ల మీ నిబద్ధత మా తెలంగాణ రైజింగ్ విజన్‌కు తోడవుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.

# ట్యాంక్‌బండ్ చుట్టూ స్కైవాక్

### హైదరాబాద్ లో మరో అద్భుతం

- హైదరాబాద్ మెట్రో డెవలప్‌మెంట్ అథారిటీ కసరత్తు
- సీఎం రేవంత్ గ్రీన్ సిగ్నల్
- స్కైవాక్‌తో పాటు మరోవైపు సైకిల్ ట్రాక్ ఏర్పాటు
- దాదాపు రూ.500 కోట్ల అంచనా వ్యయం
- త్వరలో టెండర్లు పిలిచేందుకు అవకాశం



**హైదరాబాద్, మహా:** హైదరాబాద్‌లో ప్రధాన పర్యాటక కేంద్రమైన హుస్సేన్‌సాగర్ చుట్టూ స్కైవాక్ నిర్మాణానికి మార్గం సుగమమైంది. ఈ ప్రాజెక్టుపై ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందన తెలిపింది. ఇప్పటికే ఈ స్కైవాక్ ప్రాజెక్టుపై హెచ్ఎండీఏ ప్రతిపాదనలు సిద్ధంచేసింది. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) విధానంలో చేపట్టాలనేది ప్రభుత్వం ఆలోచన. ప్రాజెక్టు నిర్వహణకు ఆర్థిక వెసులుబాటు (ఫైనాన్షియల్ వయబిలిటీ)పై ఉన్నతాధికారులు కసరత్తు చేస్తున్నారు.

**ఉమ్మా ప్రణాళిక :**

నిర్వహణ కీలకం కావడంతో ఆదాయం పొందే మార్గాలపై హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో ఉమ్మా ప్రణాళిక సిద్ధంచేస్తోంది. హుస్సేన్‌సాగర్ చరిత్రను దృష్టిలో ఉంచుకుని స్కైవాక్ నిర్మాణంలో పలు జాగ్రత్తలు తీసుకోనున్నారు. సాధ్యమైనంత వరకు నీటిలో పిల్లర్స్ లేకుండా, గట్టుపై ఉండేలా డిజైన్ రూపకల్పన చేస్తున్నారు. స్కైవాక్‌తో పాటు మరోవైపు సైకిల్ ట్రాక్‌ను కూడా నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టుకు దాదాపు రూ.500 కోట్ల వరకు ఖర్చు చేయనున్నారు.

**ప్రాజెక్టులో కీలకాంశాలు ఇవే**

నగరంలో హుస్సేన్‌సాగర్‌లోని నెక్లెస్ రోడ్డు, సంజీవయ్య పార్కు, లుంబిని పార్కు, ఎన్టీఆర్ గార్డెన్, ట్యాంక్‌బండ్ ప్రధాన పర్యాటక ప్రాంతాలలో కీలకంగా ఉన్నాయి. అలాంటి ప్రాంతాల్లో మరింత మంది పర్యాటకులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దడం ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం. ఖైరతాబాద్ మెట్రో స్టేషన్‌తో ఈ స్కైవాక్ కనెక్టివిటీ ఇవ్వనున్నారు. మెట్రో దిగి నేరుగా స్కైవాక్‌పై నుంచి నడిచి వెళ్లి హుస్సేన్‌సాగర్ అందాలను హాయిగా ఆస్వాదించవచ్చు. మెట్రో, ఎంటీఎస్ స్టేషన్ల నుంచి ఐమాక్స్ మీదుగా అటు నెక్లెస్ రోడ్డు, ఇటు ఎన్టీఆర్ పార్కు నుంచి సాగర్ చుట్టూ 10 కిలోమీటర్ల మేర ఈ స్కైవాక్‌ను నిర్మించనున్నారు. స్కైవాక్ ఆరు మీటర్లు వెడల్పుతో ఏర్పాటు కానుంది. అందులోనే ఒకవైపు సైకిల్ ట్రాక్, ఇంకో భాగం నడిచే మార్గానికి కేటాయిస్తారు. కీలకమైన మొత్తం 7 ప్రాంతాల్లో ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు ఉంటాయి. ఈ ప్రాంతాల్లో లిఫ్టులు కూడా ఏర్పాటు చేయనున్నారు. సైకిళ్లు తొక్కుతూ స్కైవాక్ పైకి చేరేలా ర్యాంపులు సైతం ఏర్పాటు కానున్నాయి.

**హుస్సేన్‌సాగర్‌ను చుట్టేసేలా..**

స్కైవాక్‌కు అనుకుని ఫుడ్‌కోర్టులు, ఓపెన్ థియేటర్లు, గేమింగ్ జోన్లు, మినీ థియేటర్లు వంటి వాటిని అందుబాటులోకి తేనున్నారు. స్కైవాక్ పైకి వెళ్లిన తర్వాత నడుచుకుంటూ హుస్సేన్‌సాగర్‌ను మొత్తం చుట్టి రావచ్చు. మార్నింగ్ వాకింగ్ కోసం ఈ మార్గాన్ని వినియోగించుకోవచ్చు. స్కైవాక్ పైకప్పుపై సోలార్ ప్యానళ్లను ఏర్పాటుచేసి సౌర విద్యుత్తును ఉత్పత్తి చేయనున్నారు. ఎంట్రీ ఫీజు కింద పర్యాటకుల నుంచి కొంత మొత్తం వసూలు చేసే యోచన ఉందని ఓ అధికారి తెలిపారు. వ్యాపార, వాణిజ్య కార్యకలాపాల కోసం పలు చోట్ల జోన్లు కేటాయించడం, పార్టీలు, పుట్టిన రోజులు, పెళ్లి వేడుకలు లాంటివి చేసుకునేందుకు లాంజ్‌లు కూడా అందుబాటులోకి తేవడం ద్వారా కూడా ఆదాయం రానుంది. ఫలితంగా ప్రాజెక్టు నిర్వహణకు ఇబ్బందులు ఏమి ఉండవని భావిస్తున్నారు.

## 19న తెలంగాణభవన్ కు కేసీఆర్

### విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం.. బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలకు నిర్ణయం



**హైదరాబాద్, మహా:** ఈ నెల 19వ తేదీన బీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించాలని బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్ రావు నిర్ణయించారు. ఈ మేరకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఆదేశాలు జారీ చేశారు. 19న మధ్యాహ్నం ఒంటిగంట నుంచి హైదరాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌లో విస్తృత స్థాయి సమావేశం జరుగనున్నది. కేసీఆర్ అధ్యక్షతన జరిగే సమావేశానికి రాష్ట్ర కార్యవర్గం, జిల్లా పార్టీ అధ్యక్షులు, ప్రస్తుత, మాజీ ఎంపీలు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులు, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, డీసీసీబీ, డీసీఎంఎస్ అధ్యక్షులు, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జిలు హాజరుకానున్నట్లు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. ప్రత్యేక సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 ఏండ్లు కావస్తున్న నేపథ్యంలో పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకల నిర్వహణతో పాటు పార్టీ సభ్యత్వ నమోదు, పార్టీ నిర్మాణం తదితర నిర్మాణాత్మక అంశాలపై విస్తృతస్థాయిలో చర్చించనున్నామని కేటీఆర్ తెలిపారు.



## చిన్నజీయర్‌స్వామిని కలిసిన మాజీ మంత్రి హరీష్‌రావు

**శంషాబాద్ , ఫిబ్రవరి 12, మహా :** సమతాస్ఫూర్తి స్ఫూర్తి కేంద్రంలో జరుగుతున్న సమతా కుంభ్ 108 దివ్యదేశాలలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు సందర్శించారు. ఈ సందర్భంగా చిన్నజీయర్‌స్వామివారి ఆశీస్సులు హరీశ్‌రావు స్వీకరించారు. సమతామూర్తి స్ఫూర్తి కేంద్రంలోని యాగశాలకు వచ్చి అర్చకులతో కంకణధారణ చేయించుకున్నారు. దీంతో పాటు తీర్థగోష్ఠిలో పాల్గొన్నారు. భక్తులతో కలిసి స్వామివారి నుంచి తీర్థం స్వీకరించారు. అనంతనం ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ శివారులోని ముచ్చింతల్‌లో సమతామూర్తి స్ఫూర్తి కేంద్రాన్ని నిర్మాణం చేసి పర్యటక కేంద్రంగా మార్చారని గుర్తు చేశారు. ఆయనతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ డిమాండ్ పెరిగినా.. ఇబ్బందులు లేకుండా సరఫరా

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పవర్ పాయింట్ ప్రజంటేషన్



**హైదరాబాద్, మహా:** వేసవి కాలం రాబోతుంది.. డిమాండ్ పెరిగినా అందుకు తగ్గట్లుగా సరఫరా చేసేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గురువారం రాత్రి ప్రజాభవన్ లో విద్యుత్ శాఖపై ఆయన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. 202223 లో 15370 మెగావాట్ల డిమాండ్ ఉంటే, 8మార్చి 2024వరకు 15623 మెగావాట్లు, 10 ఫిబ్రవరి 2025 కు 15998 మెగావాట్లకు డిమాండ్ పెరిగిందన్నారు. 21339మెగావాట్ల పవర్ మనదగ్గర అందుబాటులో ఉందని, ప్రతి సంవత్సరం పెరుగుతున్న డిమాండ్ మేరకు పెంచుకుంటూ సరఫరా చేస్తున్నామన్నారు.

## అక్రమ ఇసుక రవాణా పై పోలీసుల ఉక్కు పాదం

### ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎంఏ షుకూర్

**వరంగల్, మహా;** వరంగల్ నగరం ఇంతే జార్గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ ఇసుక రవాణా పై పోలీసులు ఉక్కు పాదం మోపారు. గురువారం ఉదయం అందాజా 08.30 గంటలకు, ఆకులపల్లి శ్రీకాంత్ తండ్రి పేరు రవి R/o: నందనం, బిసుపాక మల్లేశం, తండ్రి పేరు: ఉప్పలయ్య, R/o: వర్ధన్నపేట, బోని నరేష్, తండ్రి పేరు: శ్రీనివాస్ వరంగల్ రామన్న పేట లు వారి వారి ట్రాక్టర్లలో వర్ధన్నపేట వైపు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ ఉండగా వరంగల్ పోచమ్మ సెంటర్లో వారిని ఇసుక ట్రాక్టర్లతో సహా అదుపులోకి తీసుకొని వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని ఇన్స్పెక్టర్ షుకూర్ తెలిపారు.

# పింక్‌బుక్‌లో రాస్తున్నం

### అధికారంలోకి వచ్చాక ఇంతకింత చెల్లిస్తాం

### కాంగ్రెస్ సర్కారుకు ఎమ్మెల్సీ కవిత వార్నింగ్



**జనగామ, మహా:** కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. తమ కార్యకర్తలపై వేధింపులు అన్నీ పింక్‌బుక్‌లో రాసుకుంటున్నామని.. అధికారంలోకి వచ్చాక అన్నీ తిరిగి చెల్లిస్తామని హెచ్చరించారు. లెక్కలు ఎలా రాయాలో మాకు తెలుసునని.. మీ లెక్కలు తీస్తామన్నారు. జనగామలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. రైతు డిక్లరేషన్‌పై నిలదీస్తారని రాహుల్ గాంధీ వరంగల్ పర్యటనను రద్దు చేసుకున్నారన్నారు. సామాజిక మాధ్యమాల్లో చిన్న విమర్శ చేసినా సీఎం రేవంత్ భయపడుతున్నారన్నారు. పోస్టు చేసిన మరుసటి రోజే ఇంటికి పోలీసులు వచ్చి వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు.



## అమెరికాలో మోదీకి ఘన స్వాగతం

**మహా:** రెండు రోజుల పర్యటనలో భాగంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ అమెరికాకు చేరుకున్నారు. ఈసందర్భంగా అక్కడి భారత సంతతి ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. 'చల్లని వాతావరణం ఉన్నప్పటికీ, వాషింగ్టన్ డీసీలో తనకు ప్రత్యేకంగా స్వాగతం పలికినందుకు ప్రవాస భారతీయులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అంతే కాకుండా అమెరికాకు చేరుకున్న తర్వాత ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసీ గబ్బార్డ్‌తో భేటీ అయినట్లు తెలిపారు. ఇరుదేశాల మధ్య ఉన్న స్నేహ సంబంధాలపై ఆమెతో చర్చలు జరిపినట్లు ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## పడి లేచి.. బబుల్ టీతో వేల కోట్లకు పగడలెత్తాడు





మీరు ఏదైనా కొత్త బిజినెస్ ఐడియా కోసం చూస్తున్నారా? ట్రెండింగ్‌లో ఉన్న బిజినెస్ ఐడియాతో ఎక్కువ లాభం అర్జించాలని అనుకుంటున్నారా? అయితే, ఇండస్ట్రీని షేక్ చేస్తున్న కొత్త బిజినెస్ ఐడియా ఏంటో తెలుసా? బబుల్ టీ. మనకు సాధారణ టీ గురించి, టీ ఫ్రాంచైజీల గురించి తెలుసు. దాని బిజినెస్ మోడల్ గురించి తెలుసు. మరి బబుల్ టీ. ప్రపంచ వ్యాప్తంగా ఇప్పుడు ట్రెండింగ్‌లో ఉన్న బిజినెస్సే ఈ బబుల్ టీ బిజినెస్. బబుల్ టీని అమ్మి తాజాగా 38 ఏళ్ల యునాన్ వాంగ్ చైనాలో బిలియనీర్ అవతారం ఎత్తారు. ఫోర్బ్స్ నివేదిక ప్రకారం..ఇటీవల యునాన్ వాంగ్ సంస్థ 'మింగ్ హోల్డింగ్స్' ఐపీవోకి వెళ్లింది. ఈ ఐపీవోలో అదరగొట్టేలా 233 మిలియన్ డాలర్లను సేకరించింది. దీంతో వాంగ్ నికర విలువ 1.2 బిలియన్లకు పెరిగింది. ఫలితంగా చైనా బిలియనీర్ల జాబితాలో చేరిపోయారు. ఇక మింగ్ హోల్డింగ్స్ 'గుడ్‌మీ' పేరుతో బబుల్ టీని విక్రయిస్తుంది. 2023 చివరి నాటికి చైనాలోని తొలి ఐదు బబుల్ టీ బ్రాండ్‌లలో 9.1శాతం మార్కెట్ వాటాతో దూసుకుపోతుంది.

**యునాన్ వాంగ్ ఎవరు?**

38 ఏళ్ల యునాన్ వాంగ్ చైనాలోని ప్రముఖ బబుల్ టీ కంపెనీ గుమింగ్ హోల్డింగ్స్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు. అతని తల్లిదండ్రులు మయన్మార్ సరిహద్దుల్లో చిన్న రిటైల్ బిజినెస్‌ను నిర్వహిస్తున్నారు. యునాన్ వాంగ్ 2010లో జెజియాంగ్ సైన్స్‌టెక్ విశ్వవిద్యాలయం నుండి మెటీరియల్ సైన్స్,ఇంజనీరింగ్‌లో బ్యాచిలర్ డిగ్రీని పూర్తి చేశారు. ఆ ఏడాది దాదాపు 15 సంవత్సరాల క్రితం తన స్వస్థలమైన డాక్సీలో బబుల్ టీ షాపును ప్రారంభించాడు. బబుల్ టీ బిజినెస్ ప్రారంభంలో అనేక ఆర్థిక ఇబ్బందుల్ని ఎదుర్కొన్నాడు. రోజుకి వాంగ్ బబుల్ టీ అమ్మకాలు కేవలం 100 యువాన్ల (సుమారు $18.50) వరకు మాత్రమే అమ్మకాలు జరిగేవి. దీంతో పరిస్థితి మరింత దిగజారుతుందని భావించిన వాంగ్ తన సహ వ్యవస్థాపకుడి కూల్‌డ్రింక్‌ను అమ్మేవారు.

**ఫ్రాంచైజీలు**

రోజులు గడిచే కొద్దీ వాంగ్ అమ్మే బబుల్ టీ షాపుకు కస్టమర్ల తాకిడి ఎక్కువైంది. అమ్మకాలు జోరందుకున్నాయి. చైనా వ్యాప్తంగా మొత్తం 10వేల బబుల్ టీ ఫ్రాంచైజీలతో వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాడు. తాజా బబుల్ టీ బిజినెస్‌లో బిలియనీర్ అయ్యాడు.

**బబుల్ టీ క్రేజ్**

బోబా టీనే బబుల్ టీగా అవతరించింది. 1980లలో తైవాన్‌లో పుట్టిన బబుల్ టీ అంటే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కుర్రకారుకు యమక్రేజ్. ఈ బబుల్ టీని చల్లని పాలు, పండ్ల రసాలు, టాపియోకా (టాపియోకా అనేది కాసావా అనే మొక్క వేరు నుండి తయారు చేసే పిండి పదార్థం) , జెల్లీ ముక్కలతో తయారు చేస్తారు. ఇది ప్రపంచ వ్యాప్తంగా, ముఖ్యంగా తైవాన్, చైనా, ఇతర ఆసియా దేశాలలో ప్రాచుర్యం పొందింది. ఈ బబుల్ టీ అమ్మకాలు హైదరాబాద్, విజయవాడ, వైజాగ్‌లలో మన తెలుగు రాష్ట్రాల్లో కొనసాగుతున్నాయి. వివిధ రకలా పండ్ల రుచులు, చాక్లెట్, ఇతర ప్రత్యేక రుచులతో బబుల్ టీని విక్రయిస్తున్నారు.

# అమెరికా బహిష్కరణ

### మరో రెండు విమానాల్లో భారతీయులు

### ఫిబ్రవరి 15న వచ్చే విమానంలో మరో 170 మంది



**మహా** అక్రమ వలసదారులను స్వదేశాలకు పంపించే కార్యక్రమం చేపట్టిన అమెరికా.. మరో రెండు విమానాల్లో కొందరు భారతీయులను పంపే ప్రయత్నాలు చేస్తోంది. త్వరలో మరో రెండు విమానాలు భారత్‌కు రానున్నట్లు సమాచారం. ఫిబ్రవరి 15న వచ్చే విమానంలో 170 నుంచి 180 మంది, ఆ తర్వాత మరొక దాంట్లో మరింత మందిని తీసుకువచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. అమెరికా చేపడుతోన్న డిపోర్టేషన్ ప్రక్రియలో భాగంగా 104 మంది భారతీయులను ఫిబ్రవరి 5న భారత్‌కు తీసుకువచ్చారు. ఈ వ్యవహారంపై భారత విదేశాంగశాఖ స్పందిస్తూ.. అమెరికా బహిష్కరణ తుది జాబితాలో మరో 487 మంది భారతీయులు ఉన్నట్లు తమ వద్ద సమాచారం ఉందని తెలిపింది. దీంతో వీరంతా త్వరలోనే వెనక్కి వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. మరోవైపు అక్రమ వలసదారులను తిరిగి స్వదేశాలకు పంపించే ప్రక్రియ కొత్తదేమీ కాదని భారత ప్రభుత్వం ఇప్పటికే వెల్లడించింది. గడిచిన 15 ఏళ్లలో 15,756 మంది భారతీయులను వెనక్కి పంపించినట్లు తెలిపింది. 2009లో ఈ సంఖ్య 734గా ఉండగా.. 2019లో గరిష్ఠంగా 2042 మందిని తిరిగి పంపించిందని పేర్కొంది.

# బీజాపూర్ ఎన్‌కౌంటర్ మృతదేహాల గుర్తింపు

### మృతులలో హుంగా


- పలు నేరాలలో సూత్రదారి
- అతని తలపై రు. 8 లక్షల రివార్డ్

**మహా భద్రాచలం :** బీజాపూర్ నేషనల్ పార్క్ ఎన్కౌంటర్లో మృతి చెందిన మావోయిస్టు లను పోలీస్ అధికారులు గుర్తించారు. వీరిలో రు. 8 లక్షలు రివార్డ్ ఉన్న బస్తర్ రేంజ్ డి వి సి ఎం సభ్యుడు హుంగా ఉన్నట్లుగా గుర్తించారు. ఇతను 2006 సంవత్సరంలో ముకినార్ క్యాంపు పై దాడి చేసిన ఘటనతోపాటు, 2007 లో రాణి బోడలి క్యాంపు పై దాడి, 2013 లో నూకానాపాల్ ఆకస్మిక దాడి, 2025 లో అంబెలి ఐ ఈ డి పేల్చిన సంఘటనలో ప్రధాన సూత్రదారి అని పోలీసులు తెలిపారు. మొత్తం 31 మంది మావోయిస్టులు ఎన్కౌంటర్లో మృతి చెందగా 28 మందిని పోలీస్ అధికారులు గుర్తించి మృతదేహాలను బంధువులకు అప్పజెప్పారు. వీరిలో 11 మంది మహిళలు కాగా, 17 మంది పురుషులు ఉన్నారు.





మహా పత్రిక
ANN తెలుగు



ప్రస్తుత స్మార్ట్ ఫోన్ల యుగంలో ప్రపంచం మొత్తం సోషల్ మీడియా చుట్టూ తిరుగుతోంది. భారత్‌లో సోషల్ మీడియా మేనియా.. అంతా ఇంతా కాదు.. అన్ని దేశాలకన్నా ముందుంది. ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, ఫేస్‌బుక్ వంటివి కోట్లాది మంది జీవితంలోకి ప్రవేశించాయి. సోషల్ మీడియా వల్ల ప్రపంచంలో ఎక్కడ ఏం జరిగినా ఇట్టే తెలిసిపోతోంది. అయితే కొందరు వారి కళలను, నైపుణ్యాలను ప్రపంచానికి తెలియజేస్తుంటే.. మరికొందరు మాత్రం కష్టపడకుండానే అదృష్టం వరిస్తోంది. దీంతో వారు అనుకోకుండా ఓవర్ నైట్‌లో స్టార్ అయిపోతున్నారు. ఎంతో నైపుణ్యమున్నా.. వారిని స్టార్ ను చేసే ఓ సందర్భం రాత్రికి రాత్రే లైఫ్ ను మార్చేస్తోంది. శక్తి ఉన్నా.. లక్కు కూడా కలిసొచ్చిన మహారాణిల స్పెషల్

# ఓవర్ నైట్ స్టార్స్

04 మహారాణి












## లక్కు అంటే ఈ కుంభమేళా పిల్లదే

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభమేళా అత్యంత వైభవంగా జరుగుతోంది. కోట్లాది మంది భక్తులు పుణ్యస్నానాలకు తరలివస్తున్నారు. అయితే ఇక్కడ పూసల దండలు అమ్ముకునే మోనాలిసా అనే అమ్మాయి అందర్నీ ఆకర్షించింది. సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అనూహ్యమైనరీతిలో రాత్రికి రాత్రే స్టార్ అయిపోయింది. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన మోనాలిసా తన అందమైన కళ్లు, అమాయకమైన చూపులతో అందర్నీ కట్టిపడేసింది. యూట్యూబర్లు, టీవీ ఛానళ్లు ఆమెపైనే ఫోకస్ చేయడంతో దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. సోషల్ మీడియాలో తెగ వైరల్ అయిన ఈ బ్యూటీ అందాన్ని మెచ్చిన బాలీవుడ్ డైరెక్టర్ సనోజ్ మిశ్రా.. ఆమెకు తన సినిమాలో ఆఫర్ ఇస్తున్నట్లు ప్రకటించారు. ఆమెకు యాక్టింగ్ నేర్పించి మరీ తన సినిమాల్లోకి తీసుకుంటామని చెప్పడం గమనార్హం.

## కళ్లతోనే కవ్వించి..

ఒక్క కన్నుగీటుతో యువతరం హృదయాలను కొల్లగొట్టింది. రెండు బొమ్మలెగరేసి 'నెట్టింటా' ఊపేసిన మలబారు ముద్దుగుమ్మ.. ప్రియా ప్రకాశ్ వారియర్. ఓవర్‌నైట్ స్టార్ అయిన ఈ కేరళ కుట్టి సోషల్ మీడియా ద్వారా ఊహించనంత పాపులారిటీని సంపాదించుకుంది. తెలుగుతో పాటు ఇతర భాషల సినిమాల్లోనూ వరుసగా అవకాశాలను దక్కించుకుంది. కేవలం ఆమె కోసం సినిమా చూసేందుకు యూత్ స్పెషల్ ఇంట్రెస్ట్ చూపారంటే ఆమెపై ఉన్న క్రేజ్ ఎంతో తెలిసిపోతోంది. ప్రియా ప్రకాశ్ వారియర్... యువతరం ప్రేక్షకులు ఈ అమ్మాయిని మర్చిపోవడం అంత సులభం కాదు. ఆమె కన్నుగీటిన దృశ్యాన్ని ఇప్పటికీ మరువలేకపోతున్నారు.

## సుమధుర స్వరం.. దాసరి పార్వతి సొంతం

ఒక్క పాటతో ఓవర్ నైట్ పాపులారిటీ సాధించారు దాసరి పార్వతి. ఏకంగా సినిమాలో పాడే అవకాశం లభించింది. పార్వతి.. చిన్నతనం నుంచే తనకు ఎంతో ఇష్టమైన సంగీతాన్ని జీవిత విజయానికి బాటగా మార్చుకుంది. టీటీడీ ఎస్వీ సంగీత, నృత్య కళాశాలలో సంగీత సాధన మొదలుపెట్టి.. తన 'సరిగమపా..'లతో ప్రసిద్ధ గాయకులు, సంగీత దర్శకులను మంత్రముగ్ధుల్ని చేస్తోంది. కర్నూలు జిల్లా కృష్ణగిరి మండలానికి 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఓ మారుమూల పల్లె లక్కసాగరం. అక్కడ నివసించే శ్రీనివాసులు, మీనాక్షమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. వారిలో చివరి సంతానం పార్వతి. నిరుపేద కుటుంబం కావడంతో చిన్నప్పటి నుంచే తల్లిదండ్రులతో పాటు కష్టపడేది. ఆమె మనసు మెల్లగా పాటలవైపు మళ్లింది. డబ్బులు చెల్లించి.. సంగీతం నేర్చుకునే ఆర్థిక స్తోమత లేదు. అదే సమయంలో టీటీడీ ఆధ్వర్యంలో తిరుపతిలో నడుస్తున్న ఎస్వీ సంగీత, నృత్య కళాశాల గురించి తెలుసుకుంది. అక్కడ ఉచితంగా సంగీతం నేర్పిస్తారని తెలియడంతో సంగీత కళాశాలలో చేరింది. అక్కడ అపార ప్రతిభను సొంతం చేసుకుంది. సుమధుర స్వరంతో సంకీర్తనలు ఆలపిస్తూ గురువుల ప్రశంసలందుకుంది. ఈ క్రమంలో టీటీడీ ఎస్వీబీసీ చానల్ నిర్వహించే 'అదివో.. అల్లదివో' కార్యక్రమానికి ఎంపికైంది. తన అద్భుత గానంతో న్యాయ నిర్ణేత, ప్రముఖ గాయని శైలజ నుంచి ప్రశంసలు అందుకుంది. హైదరాబాద్‌లో ఆ చానల్ నిర్వహించిన 'సరిగమప' కార్యక్రమంలో 'ఊరంతా వెన్నెల.. మనసంతా చీకటి' అనే పాటను సుమధురంగా పాడి.. న్యాయనిర్ణేతల ప్రశంసలందుకుంది. పార్వతి స్వరమాధుర్యానికి ముగ్ధులైన న్యాయనిర్ణేతలు 'ఏం కావాలో కోరుకోవాలని' చెప్పగా.. పార్వతి మారుమూల గ్రామమైన లక్కసాగరానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరింది. ఈ విషయం తెలుసుకున్న పాలకులు వెంటనే ఆ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించారు. మొత్తానికి సోషల్ మీడియా ఆమె జీవితాన్నే మార్చివేసింది.

## గంగవ్వ.. ఆత్మ విశ్వాసానికి ప్రతీక

మై విలేజ్ షో గంగవ్వ గురించి పెద్దగా పరిచయం చేయాల్సిన పనిలేదు. గంగవ్వ అంటే ఇప్పుడు ప్రపంచమంతా పరిచయమే.. ముక్కుసూటిగా మాట్లాడే తత్వం.. కల్మషం లేని మనసు.. ఆరు పదుల వయసులో ప్రపంచానికి స్టార్‌గా పరిచయమైంది గంగవ్వ. మై విలేజ్ షో అనే యూట్యూబ్ ఛానల్లో షార్ట్ ఫిల్మ్స్‌లో నటించిన గంగవ్వ ఇప్పుడు వెండితెరపై తన నటనతో ఆకట్టుకుంటోంది. బిగ్ బాస్ సీజన్ 4లోనూ గంగవ్వ విశేషంగా అలరించింది. అనేక సినిమాల్లోనూ నటిస్తూ ఆకట్టుకుంటోంది.
ఆత్మవిశ్వాసంతో గంగవ్వ అపూర్వ విజయాన్ని అందుకుంది.
గంగవ్వ అంటే తెలంగాణలో ఒక బ్రాండ్

## కోటి రూపాయల జాబ్ వదిలేసి, రూ.300 కోట్ల కంపెనీ
### వినీతా సక్సెస్ స్టోరీ

ఉద్యోగం కోసం ఒకరి దగ్గర పనిచేయడం కాదు...తానే యజమానికిగా పదిమందికి ఉపాధి కల్పించాలని భావించింది వినీతా సింగ్. ఆలోచన వచ్చింది మొదలు క్షణం ఆలస్యం చేయకుండా రంగంలోకి దిగింది. మహిళల చర్మ సౌందర్యానికి సంబంధించి స్వదేశీ బ్రాండ్ షుగర్ కాస్మొటిక్స్ వ్యాపారంలోకి ఎంట్రీ ఇచ్చింది. తనదైన మార్కు వేసి 300 కోట్ల రూపాయల టర్నోవర్‌తో దూసుకుపోతుంది. తనలాంటి వారికి స్ఫూర్తిగా నిలుస్తోంది. ముఖ్యంగా షార్క్ ట్యాంక్ ఇండియా టీవీ షో ద్వారా వ్యాపారవేత్తగా మరింత పాపులర్ అయింది. అంతేకాదు ఈ షో ద్వారా వినీతా సింగ్ అనేక వ్యాపారాలకు ఆర్థిక సహాయం అందించి విశేషంగా నిలిచారు. దేశంలో కాస్మొటిక్స్ బ్రాండ్లు పెద్దగా లేని నేపథ్యంలో మేకప్ బ్రాండ్ సృష్టించాలనే ఆలోచన వచ్చింది. అలా 2015లో డైరెక్టటుకన్స్యూమర్ మేకప్ బ్రాండ్‌గా కౌశిక్‌తో కలిసి షుగర్ కాస్మెటిక్స్ కంపెనీని ప్రారంభించింది. భారతీయులకోసం ప్రత్యేకంగా ఇండియన్ స్కిన్ టోన్‌ల కోసం స్వదేశీ మేకప్ ఉత్పత్తులను రూపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. 2019లో ఉత్తరప్రదేశ్‌లో, తొలి స్టోర్ తెరిచింది. 2035 సంవత్సరాల మధ్య వయస్సు గల మహిళలను లక్ష్యంగా చేసుకుని, సోషల్ మీడియాలో బాగా ప్రచారం నిర్వహించి సక్సెస్ అయింది.

## కుల గణన సర్వేను సద్వినియోగం చేసుకోండి

■ బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే



**హనుమకొండ, మహా;** కుల గణన సర్వే లో పాల్గొనని వారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వివరాలు అందజేయాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే ప్రజలను కోరారు. బల్దియా పరిధి లోని ఖాజీపేట సర్కిల్ కార్యాలయం లో గురువారం కమినర్ ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది విధుల నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశం మేరకు గతం లో కుల గణన సర్వేను నిర్వహించడం జరిగిందని ఇందులో పాల్గొనకుండా వివరాలు సమర్పించని నగరవాసులు ఈనెల 16 నుండి నిర్వహించే గణన లో భాగంగా ప్రజా పాలన సేవ కేంద్రాలలో వారి వివరాలను సమర్పించాలని స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రజల సౌకర్యార్థం కావాల్సిన ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. రేషన్ కార్డులకు సంబంధించిన డేటా నమోదు శుక్రవారం (నేటి) లోగా పూర్తి చేయాలని ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి L1 జాబితాలో ఎంపికై అనర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవాలు నిర్ధారణ జరపాలని కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు రవీందర్, ప్రసన్న రాణి, ఐటి మేనేజర్ రమేష్, పాల్గొన్నారు.

# మట్టి దందా..

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజక వర్గం మట్టి మాఫియాకు అడ్డాగా మారింది. ఎక్కడ మట్టి గుట్టలు కనిపిస్తే అక్కడ గద్దల్లా వాలి నిబంధనలకు విరుద్ధంగా యదేచ్ఛగా మట్టి తవ్వి తరలిస్తున్నారు. నియోజకవర్గం లోని కొంత మంది ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు మట్టి మాఫియా అవతారం ఎత్తి వ్యాపారం చేస్తూ లక్షల రూపాయలు గడిస్తున్నారు. మట్టి తరలింపు వెనుక అధికార పార్టీ నాయకుల అండ ఉండటంతో మట్టి దందా జోరుగా సాగుతోంది. పగలు, రాత్రి తేడా లేకుండా తవ్వకాలు చేపడుతున్నా సంబంధిత అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై ప్రజల్లోపలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

- మంత్రి పేరు చెప్పి తవ్వకాలు..
- తవ్వుకున్నోడికి తవ్వుకున్నంత
- అనుమతులు అవసరం లేదు
- టిప్పర్లతో పగలు రాత్రి తేడా లేకుండా మట్టి తోలకాలు
- మున్సిపాలిటీ రోడ్ల కోసమంటూ ప్రైవేట్ వెంచర్లకు మట్టి తరలింపు
- రెవిన్యూ, పోలీస్ అధికారుల అండతో రెచ్చిపోతున్న మట్టి మాఫియా
- మట్టి టిప్పర్లు మనవాళ్లవే అంటూ హుకూం జారీ చేస్తున్న అధికార పార్టీ నేత ఎవరు...?



**హుజూర్ నగర్, ఫిబ్రవరి 13, మహా** ;సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజక వర్గం మట్టి మాఫియాకు అడ్డాగా మారింది. ఎక్కడ మట్టి గుట్టలు కనిపిస్తే అక్కడ గద్దల్లా వాలి నిబంధనలకు విరుద్ధంగా యదేచ్ఛగా మట్టి తవ్వి తరలిస్తున్నారు. నియోజకవర్గం లోని కొంత మంది ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు మట్టి మాఫియా అవతారం ఎత్తి వ్యాపారం చేస్తూ లక్షల రూపాయలు గడిస్తున్నారు. మట్టి తరలింపు వెనుక అధికార పార్టీ నాయకుల అండ ఉండటంతో మట్టి దందా జోరుగా సాగుతోంది. పగలు, రాత్రి తేడా లేకుండా తవ్వకాలు చేపడుతున్నా సంబంధిత అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై ప్రజల్లో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నియోజకవర్గ పరిధిలోని మేళ్లచెర్వు రెవెన్యూ ఎర్రగట్టు గ్రామంలో గత కొన్ని నెలలుగా ప్రభుత్వ, పట్టా భూముల్లో పెద్ద ఎత్తున మట్టి తవ్వకాలు జరుపుతూ పదుల సంఖ్యలో టిప్పర్లలో మట్టిని పట్టపగలే ఖాళీ స్థలాలు, లేఅవుట్ల కు తరలిస్తూ ఒక్కొక్క టిప్పర్ కి మూడు నుండి ఐదు వేల వరకు వసూలు చేస్తున్నారు భారీగా మట్టి వ్యాపారం చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. దీనిపై అధికారులకు సమాచారం ఉన్నా ఆ వైపు కన్నెత్తి కూడా చూడటం లేదని పైసా పెట్టుబడి లేకుండా ప్రకృతి వనరులను కాజేస్తూ ప్రతి నెలా లక్షల రూపాయలు కొల్లగొడుతున్న మట్టి దళారుల నుంచి క్రమం తప్పకుండా కమీషన్లు అందుతుండటంతో మట్టి దందాపై ఎవరు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని నియోజకవర్గం మొత్తం కోడై కూస్తోంది.జేసీబిలతో మట్టికొండలను తవ్వి పదుల సంఖ్యలో టిప్పర్లతో మట్టి తరలిస్తూ ప్రకృతి సంపదను అక్రమంగా దోచుకుంటూ.. మంత్రి పేరు బదనాం చేస్తున్నా.. మట్టి మాఫియాపై చట్టపరమైన చర్యలు ఎందుకు తీసుకోడం లేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమంగా మట్టి తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని నియోజక వర్గ ప్రజలు కోరుతున్నారు.

## పంట రక్షణ కోసం పవర్ కనెక్షన్ ఇచ్చిన వ్యక్తిపై కేసు నమోదు




**ములుగు, మహా :** అడవి పందుల నుంచి పంట రక్షణ కోసం పొలం చుట్టూ బైండింగ్ వైర్ అమర్చి విద్యుత్ కనెక్షన్ ఇచ్చిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెకంటేశ్వర్లు తెలిపారు. ములుగు మండలం అబ్బాపూర్ శివారులో అందిన సమాచారం మేరకు గ్రామానికి చెందిన ఆదిగొప్పుల చంద్రమౌళి అనే వ్యక్తి తన పొలం చుట్టూ తీగలు అమర్చి విద్యుత్ కనెక్షన్ ఇచ్చినట్లు గుర్తించిన పోలీసులు ఎలక్ట్రీషియన్ ద్వారా విద్యుత్ సరఫరా తొలగించి తీగలను నిర్వీర్యం చేశారు. చంద్రమౌళిని అదుపులోకి తీసుకొని అతనిపై వైల్డ్ లైఫ్, విద్యుత్ యాక్ట్ ల ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు. రైతులు వన్యప్రాణులను చంపొద్దని, పంటల రక్షణ పేరుతో విద్యుత్ తీగలు అమర్చితే కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. పంట పొలాల చుట్టూ విద్యుత్ తీగల అమర్చినట్లు గుర్తించి సమాచారం ఇచ్చిన వారికి రూ .5వేలు బహుమతి అందిస్తామని ఎస్సై పేర్కొన్నారు.

## పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

■ వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద

**వరంగల్, మహా ;** వరంగల్ జిల్లా లోని ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లో జిల్లాలోని ఎంజీఎం, ప్రాంతీయ కంటి ఆసుపత్రి, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి, ప్రభుత్వ ఆయుర్వేదిక్ ఆసుపత్రి, నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆసుపత్రి, నర్సింగ్ కాలేజ్, వర్ధన్నపేట ప్రభుత్వప్రభుత్వాసుపత్రుల పనితీరు, సాధించిన లక్ష్యాలు, అవసరాలపై కలెక్టర్ కూలంకషంగా సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. మాతా శిశు సంరక్షణ కేంద్రం, టి డయాగ్నస్టిక్ హబ్, ఎం ఎల్ హెచ్ పి పనితీరు వంటి పలు అంశాలపై కలెక్టర్ చర్చించి వైద్య అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు జరిగేలా కృషి చేయాలన్నారు. మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాల ద్వారా మెరుగైన వైద్యం అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసావాలు జరిగేలా పర్యవేక్షణ జరగాలని, ప్రసావానికి దగ్గరగా ఉన్న గర్భిణులను రెగ్యులర్గా మానిటరింగ్ చేయాలన్నారు. రెగ్యులర్గా చెకప్ సకాలంలో జరగాలని, ఏఎంసి రిజిస్ట్రేషన్ 100% కావాలన్నారు. ఆసుపత్రుల్లో అవసరమైన వారికి మందులు అందుబాటులో ఉంచి, రోగులకు అందేలా చూడాలని తెలిపారు. డయాగ్నస్టిక్ హబ్ ద్వారా ప్రస్తుతం ఫలితాలు ఆలస్యంగా అందుతున్నాయని, వీటిని తగ్గించి త్వరితంగా (ఫలితాల) రిపోర్ట్ ఇచ్చేలా ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. పరీక్షా నమూనాలు టి హబ్ ద్వారా త్వరగా చేరుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది కచ్చితంగా సమయపాలన పాటించి రోగులకు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. లక్ష్యసాధనలో వెనుకబడి ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను గుర్తించి, లక్ష్యాలను సాధించేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓను ఆదేశించారు. ప్రతి ఆసుపత్రిలో పేషంట్ల హక్కులు, కర్తవ్యం వివరాలు తెలిపే బోర్డును ప్రదర్శించాలన్నారు. సికేఎం ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళా క్యాంటీన్ ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవాలని, సివిల్ వర్క్స్ చేయుటకు వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని సూపరింటెండెంట్ ను ఆదేశించారు. పేషేంట్ల సౌకర్యార్థం ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రిలో ఆప్తోమిక్ సర్జన్ ను డెప్యూటషన్ ప్రాతిపదికన నియమించుటకు చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓ ఆదేశించారు. నర్సంపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఆన్లైన్లో తరగతులు నిర్వహించబడుతున్నాయని, ఆఫ్లైన్లో తరగతులు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఎంజీఎం ఆసుపత్రిలో శవ పరీక్షల కేంద్ర మరమ్మత్తులు ఏర్పాట్లపై సమీక్షించి అందులో వేగం పెంచి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రభుత్వ ఆయుర్వేదిక్ ఆసుపత్రిలో వెంటనే ఆటో జనరేటర్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు ప్రభుత్వాసుపత్రుల సూపరింటెండెంట్ లు కిషోర్, నరసింహస్వామి, భరత్ కుమార్ , పద్మావతి రామమూర్తి, ఆరంబోలు శ్రీనివాస్ సత్యజిత్ రే, వైద్యాధికారులు రాజు , లతా తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత



**హుజూర్ నగర్, ఫిబ్రవరి 13, మహా ;** అనారోగ్యంతో బాధపడుతున్న బాధితుడికి ముత్తూట్ ఫైనాన్స్ ఆర్థిక సాయం అందజేశారు. హుజూర్ నగర్ మండల పరిధి లోని వేపల సింగారం గ్రామానికి చెందిన ఉల్లెందుల రాజేష్ అనారోగ్యంతో బాధపడుతుండగా హుజూర్ నగర్ కు చెందిన ముత్తూట్ ఫైనాన్స్ ఎం జార్జి ఫౌండేషన్ ద్వారా రూ 30000/లఆర్థిక సాయం బ్రాంచ్ మేనేజర్ పి నరేష్ గురువారం అందజేశారు. కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ కుందూరు శ్రీనివాస్ రెడ్డి, మౌలాలి ,మాలోత్ శంకర్, వడ్లానపు సత్యనారాయణ, వెంకన్న, లక్ష్మీనారాయణ, ఫరీద్, చక్కర రామిరెడ్డి, ఉల్లెందుల అంకమ్మలు పాల్గొన్నారు..

## దేవస్థానంలో గరుకు స్తంభం ఏర్పాటు



**వరంగల్, మహా;** వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ గుడివిల్ విసిట్లో భాగంగా డిస్టిక్ వి 101 ఏ వాసవి క్లబ్ వరంగల్ నందు గల శ్రీ గోవిందరాజ స్వామి దేవస్థానం నందు గరుకు స్తంభం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు వాసవియన్ డైమండ్ స్టార్ కే సి జి ఎఫ్ శ్రీ ఇరుకుల్ల రామకృష్ణ చేతుల మీదుగా ఏర్పాటు చేయడం జరిగింది. గోవిందరాజస్వామి దేవస్థానంలో ఆర్వో ప్లాంట్, గోశాల నిర్మాణానికి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ నుండి మ్యాచింగ్ గ్రాంట్ ను అనుమతించినందున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇందుకు సహకరించిన వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ కార్యదర్శి వాసవి సేవా సంకల్ప కేసీజిఎఫ్ గార్లపాటి శ్రీనివాస్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ స్మార్ట్ సిటీ అధ్యక్షులు వాసవియన్ అల్లంకి సంతోష్ కార్యదర్శి బల్లి నరేష్ కుమార్ కోశాధికారి బుద్ధ సతీష్ కుమార్ జోన్ చైర్మన్ ఎలగందుల రాజేంద్రప్రసాద్ రీజన్ చైర్మన్ ప్రతిభా సంకల్ప, పుల్లూరు శ్రీధర్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ వాసవియన్ గోల్డెన్ స్టార్ శ్రేయోభిలాషి తోట వైద్యనాథ్ తోపాటు ఇతర జిల్లా క్యాబినెట్ సభ్యులు పాల్గొన్నారు.

## మడికొండ డంప్ యార్డు.. క్షేత్రస్థాయిలో పరిశీలన



**హనుమకొండ, మహా;** మడికొండ ప్రాంత పరిధి లోని డంప్ యార్డు నుండి దుమ్ము ధూళి వ్యాపించకుండా తగు చర్యలు చేపట్టనున్నట్లు బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే తెలిపారు. గురువారం బల్దియా అధికారులు స్థానికులతో కలిసి రాం పూర్ లో గల డంప్ యార్డ్ లో కమిషనర్ పర్యటించి డంప్ యార్డు లో దుమ్ము ధూళి పొగ రావడానికి గల కారణాలను స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకొని తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డంపు యార్డులో అంతర్గత చర్యల వల్ల మంట ఏర్పడినట్లయితే డంపు నుండి ఇతర ప్రాంతాలకు మంటలు వ్యాపించకుండా మండే చెత్తను అట్టి డంప్ నుండి వేరు చేయాలని ప్రతి నిత్యం మంటలను వెంటనే ఆర్పడానికి వీలుగా మూడు నీటి ట్యాంకర్లను ఏర్పాటు చేసుకొని అందుబాటులో ఉండాలని నీటి కొరత రాకుండా అక్కడే నీటి సంపుల ఏర్పాటు ఉండే విధం గా చూడాలని ఇప్పటికే కొనసాగుతున్న బయో మైనింగ్ ప్రక్రియ ను వేగవంతం గా పూర్తి చేయడం తో పాటు ఇప్పటికే 12 ఎకరాలలో బయో మైనింగ్ పూర్తయి నందున అక్కడి నుండి ఆర్ డి ఎఫ్ ఇతర వ్యర్థాలు త్వరితం గా తరలించి అట్టి భూమిని బల్దియా కు అందజేయాలని ఈ ప్రాంతంలో ఏపుగా పెరిగే యూకలిప్టస్ వంటి మొక్కలను నాటి ఈ ప్రాంతం పచ్చదనం ఉట్టిపడేలా సుందరీకరించాలని హార్టికల్చర్ అధికారిని ఆదేశించారు. చెత్తను వేరు చేసి డంప్ యార్డు ప్రాంతంలో గల షెడ్ ల యందు కంపోస్టు ను తయారు చేసేలా చూడాలని డంపు యార్డ్ యందు గల కాలువను పరిశీలించిన కమిషనర్ దాని ఔట్ లెట్ ఎటువైపు ఉందో పరిశీలించి అక్కడి నుండి వచ్చే నీరు కాలుష్యానికి గురికాకుండా తగు చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర హెచ్ ఓ రమేష్ సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్ ఈ ఈ లు మహేందర్ సంతోష్ డి ఈ సారంగం ఏఈ లు రామన్న సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## అవినీతిరహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి




**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 13 మహా:** జాతీయ సేవా పథకం మరియు నెహ్రూ యువకేంద్ర రంగారెడ్డి జిల్లా సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నంలో విద్యార్థులకు విజిలెన్స్ అంశం పై అవగాహనా కార్యక్రమము మరియు పోటీలు నిర్వహించారు. యువజన అధికారి ఈసయ్య మరియు కళాశాల ప్రిన్సిపాల్ డా.రాధికలు మాట్లాడుతూ అవినీతిరహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. జాతీ య సేవాపతక బాలుర ప్రోగ్రాం అధికారి డా.చింతల రాకేశ్ భవాని విజిలెన్స్ కు సంబందించిన ప్రతిజ్ఞను అందరిచే చేయిస్తూ పారదర్శక సమాజం రావాలని కోరారు.వక్తృత్వ విభాగంలో నిర్వహించిన పోటీలలో వరుసగా ప్రథమ,ద్వితీయ తృతీయ బహుతులు పొందిన విద్యార్థులు పూజిత,నితిన్,సంతోష్ లకు మెమెంటోలు అందజేశారు. సమన్వయకర్తగా ప్రోగ్రాం అధికారి డా.రమేశ్,వందన సమర్పణ డా.చింతల రాకేశ్ భవాని లు వ్యవహరించారు. కార్యక్రమములో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.సురేశ్, ప్రోగ్రాం అధికారులు డా.రచన, సుధాకర్ లు మరియు అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## కోడిగుడ్లు, మాంసం పై అపోహలు వద్దు

■ జిల్లా పశుసంవర్ధక అధికారి శివ్వాల మన్మదరావు




**పార్వతీపురం, ఫిబ్రవరి 13 :** కోడిగుడ్లు, కోడి మాంసంపై అపోహలు వద్దని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ శివ్వాల మన్మధరావు తెలిపారు. రాష్ట్రంలో బర్డ్ ఫ్లూ వైరస్ వ్యాధిని గోదావరి జిల్లాలో కోళ్ళలో నిర్ధారించడం దృష్ట్యా జిల్లాలోని పశు సంవర్ధక శాఖ ముందస్తు చర్యగా జిల్లాలో స్థానిక పశువైద్యాధికారులతో తనిఖీ నిర్వహించగా, ఇప్పటి వరకు జిల్లాలో బర్డ్ ఫ్లూ వ్యాధి లేదని నిర్ధారణ జరిగిందని చెప్పారు. ఈ మేరకు మన్మధరావు గురువారం పలు ప్రాంతాల్లో సందర్శించారు. జిల్లాలో కోళ్ళలో ఎటువంటి అసాధారణ మరణాలు నమోదు కాలేదని నిర్ధారించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ముందస్తు వ్యాధి నిరోధక చర్యలలో భాగంగా జిల్లాలోని కోళ్ళ రైతులకు తగు నివారణ చర్యలను చేపట్టి వ్యాధి వ్యాపించకుండా జాగ్రత్త వహించాలని సూచించినట్లు ఆయన చెప్పారు. ఇందులో భాగంగా ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుండి కోళ్ళ రవాణాపై స్థానిక చెక్ పోస్టు సిబ్బందిని అప్రమత్తం చేశామన్నారు. కోడి మాంసం, గుడ్లు వినియోగించేవారు ఎటువంటి అపోహలు అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. కోడి మాంసం, గుడ్లు ఎప్పటిలాగే వినియోగించుకోవచ్చని ఆయన అన్నారు. కోడి గుడ్లు, మాంసాలను బాగా ఉడికించి వినియోగించడం వల్ల ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తినట్లు ఏ సంస్థలు / శాఖలు ధృవీకరించలేదని ఆయన పేర్కొన్నారు. బర్డ్ ఫ్లూ వ్యాధి గురించి ఎటువంటి అపోహలు, ఆందోళనలను నివృత్తి చేయడానికి పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉన్నతాధికారులు 17 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని ఆయన వివరించారు. పొరుగు రాష్ట్రాల నుండి మన జిల్లాలోకి వ్యాధి సోకిన కోళ్లు రవాణా జరగకుండా జిల్లా లో 5 చెక్ పోస్ట్ లలో సిబ్బంది ని నియమించినట్లు ఆయన చెప్పారు. బర్డ్ ఫ్లూ వ్యాధి నివారణ చర్యల నిమిత్తం మరిన్ని వివరాలకుస్థానిక పశు వైద్యాధికారులను సంప్రదించా లని ఆయన విజ్ఞప్తి చేశారు.

## అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి



**పాలకొండ, మహా ;** అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని, గ్రాట్యూటీ అమలు చేయాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మారుస్తూ జీవో ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షులు ఎన్. హిమప్రభ, ప్రాజెక్టు కార్యదర్శి బి. అమరవేణి పేర్కొన్నారు. ఐసిడిఎస్ పీవోకు వినతిపత్రం బుధవారం అందించారు. అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, గ్రాడ్యూటీ అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో ఉన్న మొత్తం మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్పు చేస్తూ వెంటనే జీవో ఇవ్వాలన్నారు. హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడ్లెన్స్ రూపొందించి అమలు చేయాలన్నారు. సర్వీసులో ఉన్న వారికి దహన సంస్కార ఖర్చులకు రూ.20 వేలు, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. పెండింగ్లో ఉన్న సెంటర్ అద్దెలు, టీఏ బిల్లులు వెంటనే ఇవ్వాలన్నారు.

## బోడుప్పల్ దళితుల భూములకు పరిష్కారంచూపండి

ముఖ్యమంత్రికి వినతి పత్రం ఇచ్చిన డాక్టర్ రాపోలు రాములు



**ఉప్పల్,మహా :** బోడుప్పల్ మున్సిపల్ సంక్షేమ సంఘాల సమాఖ్య చెర్మెన్ డాక్టర్ రాపోల్ రాములు హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి నివాసంలో రేవంత్ రెడ్డిని కలిసారు. బోడుప్పల్ కు చెందిన దళిత కుటుంబాలకు సంబంధించిన 300 ఎకరాల పైన గల అసైన్మెంట్ భూముల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. గత ప్రభుత్వంలో హామీలు ఇచ్చి ఏ యొక్క దళితుల కుటుంబాల భూమికి ఎలాంటి న్యాయం చేయలేదు అని ముఖ్యమంత్రికి వివరించడం జరిగింది, ముఖ్యమంత్రి గతంలో మేడ్చల్ ఎంపీగా ఉన్నప్పుడు నా దృష్టిలో ఉన్నది ,బోడుప్పల్ లో ఉన్న ప్రతి దళిత కుటుంబాలను మా ప్రభుత్వం కడుపులో పెట్టుకొని చూసుకుంటుంది అని ఖచ్చితంగా ప్రభుత్వం మీకు తోడుగా ఉంటుందని ముఖ్యమంత్రి వెంటనే ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డిని పిలిచి రాపోల్ రాములుని రెండు రోజులలో పిలిపించుకొని పూర్తి సమాచారం తీసుకొని మళ్లీ నన్ను కలవండి అని చెప్పడం జరిగింది, ఈ సందర్భంగా రాపోల్ రాములు వినతి పత్రాన్ని ముఖ్యమంత్రికి ఇవ్వడం జరిగింది. సమస్యను కచ్చితంగా పరిష్కరిస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు, అని ముఖ్యమంత్రికి డాక్టర్ రాపోలు రాములు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**మంచాల, ఫిబ్రవరి 13 మహా:** మండలంలో పలు అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. మండలంలోని ఆరుట్ల గ్రామంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ మోడల్ స్కూల్లో పలు అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఏఎంసి చైర్మన్ గురునాథ్ రెడ్డి, మాజీ ఎంపీపీ జయమ్మ, మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల రాజశేఖర్ రావు, చీమల జంగయ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ భూమిని కాపాడండి

- ఇబ్రహీంపట్నం ఆర్డీవోకు ఫిర్యాదు చేసిన మాజీ ఎంపీటీసీ నల్ల ప్రభాకర్
- నోటరీల ద్వారా విక్రయాలు జరుపుతున్న భూ కబ్జాదారులు
- ఫిర్యాదులు చేసిన పట్టించుకోని రెవెన్యూ అధికారులు



**అబ్దుల్లాపూర్మెట్, ఫిబ్రవరి 13, మహా:** ప్రభుత్వ ప్రభుత్వ భూములను కాపాడాలని మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్ల ప్రభాకర్ అన్నారు. పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ తట్టిఅన్నారం గ్రామ సర్వే నెంబర్ 127/1 ప్రభుత్వ భూమిలో కొంత మంది అక్రమార్కులు అక్రమ ప్లాట్లు చేసి అమ్మేస్తున్నారని... వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంతరెడ్డికి గురువారం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మాజీ ఎంపీటీసీ నల్ల ప్రభాకర్ మాట్లాడుతూ... రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్మెట్ మండలం తట్టి అన్నారం గ్రామ సర్వే నెంబర్ 127/1లో గల ప్రభుత్వ భూమిలో కొంత మంది ఇదే గ్రామానికి చెందిన దేవిడి ఆశిరెడ్డి, సత్తిరెడ్డి, అనసూయమ్మ, వెంకటరెడ్డి, చంద్రారెడ్డి, పెంటారెడ్డి, మాధవరెడ్డి, నర్సింహారెడ్డి, రవీందర్రెడ్డి, లోహిత్ రెడ్డి, సురేందర్రెడ్డి, కృష్ణారెడ్డి, సంజీవరెడ్డి, శ్రీనివాస్రెడ్డి, శ్రీధర్రెడ్డి, ప్రభాకర్లు వీరందరూ కలిసి దేవిడి మాలతి భర్త సురేందర్రెడ్డి సేల్డీడ్ చేసినట్లు తెలిపారు. తట్టి అన్నారం చౌరస్తా మెయిన్ రోడ్డు, సర్వే నెంబర్ 127/1, 127/3లలో మాలతి, సురేందర్రెడ్డి అమ్మిన ప్లాటు నెంబర్ 31 విస్తీర్ణం 817 గజాలు, ప్లాటు నెం. 40, 41 విస్తీర్ణం 596లు, 127/3 నిషేధిత జాబితలో ఉండడం వలన నోటరీ పద్దతి ద్వారా విక్రయాలు జరిపారు. సర్వే నెంబర్ 127/1లో సర్వే నెంబర్ 127/3 పేరుతో ప్లాట్లుగా చేసి పంచుకొని అమ్మిన దేవిడి మాలతి భర్త సురేందర్రెడ్డి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ''తల పాపం.. తిల పిడికెడు అన్నట్లు''ప్రభుత్వ భూమిని తల ఇంత పంచుకొని ప్లాట్లుగా చేసి.. నోటీరీల ద్వారా విక్రయిస్తున్నారని తెలిపారు. 127/1, 127/2, 127/3 సర్వే నెంబర్లలో 5 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందన్నారు. ఈ భూమి యొక్క విలువ దాదాపు రూ. 100 కోట్లు ఉంటుందన్నారు. గతంలో రెవెన్యూ అధికారులు సర్వే చేసి బౌండీస్ కూడా పెట్టారు. అయిన అక్రమార్కులు ఆ బౌండీస్ను తొలగించి విక్రయాలు జరుపుగుతున్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసి మండల రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి అక్రమార్కులకు పాల్పడిన వారిపై చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మస్క శ్రీనివాస్, డీ మునీందర్రెడ్డి, సుక్క రవికుమార్ తట్టిఅన్నారం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతరకు పోటెత్తిన భక్తులు

- ముందస్తు ప్రణాళికతో పుణ్య దర్శనాలు చేసుకుంటున్న భక్తులు
- ఇప్పటికే 5 లక్షల మంది భక్తుల దర్శనం







**తాడ్వాయి, మహా:** మినీ మేడారం జాతర సందర్భంగా జిల్లాలో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంతాలు భక్తులతో కిటికిటలాడు తున్నాయి. దేవాదాయ శాఖ అధికారుల అనుమతితో ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శనాలు జరుగుతుండటంతో దర్శనాలు సజావుగా జరుగుతున్నాయి. ప్రభుత్వ సూచనలతో జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ ముందస్తు ప్రణాళికతో వివిధ శాఖల అధికారులను సమన్వయం చేస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పర్యవేక్షిస్తున్నారు. మినీ జాతరను పురస్కరించుకొని మేడారం, ఐలాపూర్, కొండాయి, మల్యాల ప్రాంతాలలోని వనదేవతల గద్దెల ప్రాంతాలలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. గద్దెల వద్ద చలువ పందిళ్లు ఏర్పాటు చేయగా, జంపన్న వాగులో నీటి ప్రవాహం లేకున్నప్పటికీ భక్తులు పుణ్యాస్నానాలు ఆచరించడానికి నల్లాలు ఏర్పాటు చేశారు. ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపడుతున్నారు. జిల్లా పోలీసు యంత్రాంగం ప్రత్యేకంగా వెయ్యి మంది సిబ్బందిని నియమించి ట్రాఫిక్ జామ్ కాకుండా చర్యలు తీసుకున్నారు. ఈనెల 15తో మినీ జాతర ముగియనుంది. మినీ జాతర కోసం రాష్ట్ర ప్రభుత్వం మేడారం సుమారు రూ.5.30కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. కాగా, రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిపారుదల, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క గురువారం మేడారం అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. సాంప్రదాయబద్ధంగా పూజారులు అమ్మవారి పసుపు, కుంకుమ, బంగారం (బెల్లం) మంత్రికి అందజేశారు. మంత్రి వెంట అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఇసుక రవాణాలో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు



**ములుగు, మహా :** నిబంధనలకు విరుద్ధంగా ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ పి.శబరీష్ అన్నారు. గురువారం ములుగు జిల్లా మంగపేట మండలం రాజుపేట, కత్తిగూడెం ఇసుక క్వారీలను జిల్లా ఎస్పీ శబరీష్ మాట్లాడుతూ.. ఇసుక క్వారీలలో పనిచేసే సిబ్బంది తప్పుడు నిర్ణయాలు తీసుకుంటూ, ప్రభుత్వ నిబంధనలకు విఘాతం కలిగిస్తే పోలీసు కేసులు నమోదు చేస్తామన్నారు. క్వారీలోని ఇసుక నిల్వలపై ఆరాతీసి, క్వారీ ఆఫీసులో ఉన్న రికార్డులను పరిశీలించారు. క్వారీలో పనిచేసే సిబ్బంది జీరో బిల్లులు, డబుల్ ట్రిప్, అదనపు లోడ్, నకిలీ బిల్లులు, తప్పుడు వాహనంలో రవాణా, నమోదు చేసిన ప్రాంతానికి కాకుండా ఇతర స్థానాలకు తరలించడం లాంటి ఉల్లంఘన లకు పాల్పడితే ఊరుకునేదిలేదన్నారు. ఎవరైనా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలలో ఏటూరు నాగారం సీఐ ఏ.శ్రీనివాస్, మంగపేట ఎస్సై టీవీఆర్ సూరి, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పబ్లిసిటీతో పనిలేదు,అభివృద్ధే నా లక్ష్యం

- డివిజన్ సమస్యలు పరిశీలించిన ఎమ్మెల్యే నాయిని



**హనుమకొండ,మహా ;** హనుమకొండ, వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ప్రజలచేత ఎన్నికైన నాకు పబ్లిసిటీతో పనిలేదని, ప్రజల అవసరాలు, అభివృద్ధే లక్ష్యమని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం రోజున నియోజకవర్గ పరిధిలోని 49వ డివిజన్ లో రెవెన్యూ కాలనీ, లోటస్ కాలనీ, ప్రకాశ్ రెడ్డి, ఇందిరమ్మ కాలనీలలో విస్తృతంగా పర్యటించారు. అన్ని కాలనీలలో నడుస్తూ నేరుగా ప్రజలతో మాట్లాడారు. డివిజన్ లో ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టమాని, అత్యవసరంగా ఉన్న కాలనీలలో రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైన్ నిర్మాణాల వీలైనంత త్వరగాతిన పనులను ప్రారంభిస్తారని తెలిపారు. స్థానికంగా ఉన్న అభివృద్ధి కార్యక్రమాలను త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు.ప్రకాష్రెడ్డి పేట లో స్థానిక మహిళలు విద్యుత్తు స్థంభం సమస్య ఉందని తెలుపగా అధికారుల దృష్టికి తక్షణమే తిసుకువెళ్ళమని స్థానిక నాయకులకు సూచించారు.ఇందిరమ్మ కాలానిలో గడిచిన పదేళ్లలో కేవలం కాలనీ పేరు చూసి పట్టించుకున్న నేతలు లేరని వాపోయారు. ఎమ్మెల్యే గారు వేంటనే స్థానికంగా కావాల్సిన పనులను అంచనాలు వేసీ తీసుకురావాలని నేతలకు తెలిపారు. అనంతరం స్థానిక డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశామయ్యారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం, సంక్షేమ పథకాల అమలు, ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, పార్టీ కార్యకర్తల బాగోగులు దృష్టికి తీసుకురావాలని కోరారు. దళారీ వ్యవస్థ లేకుండా నిష్పక్షపాతంగా, అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా పార్టీ నాయకులు చూసుకోవాలని కోరారు.ప్రతిపక్ష పార్టీ నేతలు డివిజన్ లలో ప్రజలను తప్పుద్రోవ పట్టిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలని సూచించారు.డివిజన్ లలో నాయకులు ఐక్యతతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఏనుగు మానస రామ్ ప్రసాద్, డివిజన్ అధ్యక్షులు రాజమల్లారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని లక్ష్మా రెడ్డి, బంక సంపత్ నాయకులు రఘుపల్ రెడ్డి, రాజు, కరణ్, ఎంఏ సమద్, సతీష్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లాలో 54స్కూళ్లను దత్తత తీసుకున్న దిశ ఫౌండేషన్



**ములుగు, మహా :** విద్యాభివృద్ధిలో భాగంగా ములుగు జిల్లాలో దిశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలానికి ఆరు పాఠశాలల చొప్పున మొత్తం 54 ప్రైమరీ స్కూళ్లను దత్తత తీసుకున్నట్లు ఫౌండేషన్ జనరల్ మేనేజర్ సి. మురళీధర్ తెలిపారు. అందులో భాగంగా గురువారం దత్తత తీసుకున్న పాఠశాలల్లో ఇంగ్లీష్ ఉపాధ్యాయులకు మురళీధర్తో పాటు చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.వేణుబాబు, పర్సనల్ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ దుర్గాప్రసాద్, ఈసీఐఎల్ టీం సభ్యులు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించారు. అనంతరం ములుగు మండలం బండారుపల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల ప్రతిభ, ప్రదర్శించిన నాటకాలను వీక్షించి అభినందించారు. జిల్లాలో దత్తత తీసుకున్న పాఠశాలల్లో చేపడుతున్న కార్యక్రమాలను పర్యవేక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యాభివృద్ధిలో భాగంగా ఎంపిక చేసిన పాఠశాలల్లో ప్రణాళికా బద్ధంగా పనులు పూర్తి చేస్తున్నామన్నారు. విద్యా ప్రమాణాల మెరుగుదల కోసం ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ దిశా ఫౌండేషన్ ప్రతినిధులు ఐశ్వర్య, ప్రతిభ, జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాల్ రావు, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు అర్షం రాజు, గుల్లపెల్లి సాంబయ్య, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# న్యాయమూర్తిపై చెప్పు విసిరిన నిందితుడు

- ఎల్బీనగర్ లోని రంగారెడ్డి జిల్లా కోర్టులో ఉద్రిక్తత
- ఖండించిన రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్
- నేడు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు, ధర్నా చేపట్టాలని పిలుపు

**ఎల్బీనగర్, ఫిబ్రవరి 13, మహా :** ఎల్బీనగర్ లోని రంగారెడ్డి జిల్లా కోర్టులో కేసు విచారణ సందర్భంగా ఒక నిందితుడు గురువారం న్యాయమూర్తిపై చెప్పు విసిరిన ఘటన కలకలం రేపింది.వివరాల్లోకి వెళ్తే.. నగరంలోని అత్తాపూర్ సిక్ విలేజ్ కు చెందిన కరణ్ సింగ్ అలియాస్ సర్దార్ చీమకొర్తి (22) పలు నేరాల్లో నేరస్తుడు కాగా నార్సింగ్ పీఎస్ పరిధిలోని హత్య కార్డుతో పాటు జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని హత్య హత్యాయత్నం కేసు విచారణలో భాగంగా ఓ కార్డులో ఈ నెల 11న రంగారెడ్డి జిల్లా 9వ అడిషనల్ సెషన్స్ జడ్జి హరిశ నిందితుడికి జీవితఖైదు విధిస్తూ తీర్పు వెలువరించారు.గురువారం మరో హత్య యత్నం కేసులో కూడా జీవిత ఖైదు విధిస్తు తీర్పు చెప్పడంతో ఆగ్రహానికి లోనైన కరణ్ సింగ్ కరణ్ ఈ క్రమంలో ఒక్కసారిగా తన కాలికి ఉన్న చెప్పును తీసి మహిళా జడ్జిపై విసిరాడు.ఈ పరిణామంతో జడ్జి సహా అందరూ షాక్ కు గురి కాగా, పోలీసులు వెంటనే నిందితుడిని అదుపులోకి తీసుకుని పక్కకు తీసుకెళ్లారు.జడ్జ్ పై చెప్పు విసిరిన అనంతరం తానకు వాదిస్తున్న అడ్వకేట్ పై కూడా దాడి చేశాడు. జడ్జిపై జరిగిన దాడిని జిల్లా బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది.దాడికి నిరసనగా శుక్రవారం అన్ని కోర్టుల్లో విధులు బహి ష్కరిస్తున్నట్లు పేర్కొన్నది. న్యాయమూర్తి పై జరిగిన దాడిని న్యాయవ్యవస్థ పై జరిగిన దాడిగా పరిగణిస్తూ భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ తరపున రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొండల్ రెడ్డి కోరారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని బార్ అసోసియేషన్ ల్లో నిరసన, ధర్నాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

## మైనారిటీ సోదరుల షాబ్ ఏ భారత్ పండుగకు అన్ని ఏర్పాట్లు




**ఉప్పల్,మహా :** ఉప్పల్ చిల్కానగర్ డివిజన్ లోని మైనారిటీ ఖబరస్థాన్ లో కబరస్థాన్ కమిటీ అధ్యక్షులు అబ్బో భాయ్ వారి కమిటీ సభ్యులు MD హనీఫ్,MD మొహమ్మద్, MD మహమూద్, MD పెద్ద కాసిం మొదలగు వారి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ షాబ్ ఏ భారత్ పండుగకు కబ్రిస్తాన్ లో గడ్డి పిచ్చి మొక్కలతో నిండిపోయిందని కబ్రిస్తాన్ని జిహెచ్ఎంసి సిబ్బందితో క్లీన్ చేయించాల్సిందిగా, అదేవిధంగా ఎలక్ట్రికల్ లైట్స్ ఏర్పాటు చేయాల్సిందిగా కోరడం జరిగింది,కార్పొరేటర్ గీతా ప్రవీణ్ వెంటనే స్పందిస్తూ జిహెచ్ఎంసి శానిటేషన్ సూపర్వైజర్ జగన్ , మరియు ఎలక్ట్రికల్ DE రవీందర్ గారితో మాట్లాడి కబరస్థాన్లో శానిటేషన్ గ్యాంగ్ వర్క్ ఏర్పాటు చేసి కబరస్థాన్ని క్లీన్ చేయాల్సిందిగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది , అదేవిధంగా కబ్రిస్తాన్లో అన్ని మూలల ఎలక్ట్రికల్ లైట్స్ ఏర్పాటు చేయాల్సిందిగా కోరడం జరిగింది. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ షాబ్ ఏ భారత్ పండుగకు ముస్లిం మైనారిటీ సోదరులు నమాజ్ తో పాటు వారి పెద్దలకు కబర్ల వద్ద పూలతో చాదర్లు ఏర్పాటు చేస్తారని, రాత్రి అంతా జాగారం చేస్తారని తెలిపారు ,సానిటేషన్ సిబ్బంది మరియు జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ సిబ్బంది కబ్రిస్తాన్లో కావలసిన అన్ని ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశించడం జరిగింది , అనంతరం వారు స్వయంగా కబ్రిస్తాన్లో పనులను పర్యవేక్షించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి, కోకుండా జగన్,MD షఫీ, MD గౌస్ శానిటేషన్ సూపర్వైజర్ జగన్, SFA లు ప్రఖ్యాత్, శ్రీరామ్ మరియు శానిటేషన్ సిబ్బంది ఉన్నారు.

## అక్రమ మద్యం స్వాధీనం

**శ్రీకాకుళం, మహా :** అక్రమ మద్యం రవాణా మరియు నిల్వలను పూర్తి స్థాయిలో అరికట్టాలని శ్రీకాకుళం జిల్లా ఎస్పీ శ్రీ కెవి మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు ఇచ్చాపురం రూరల్ పోలీసు స్టేషను ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది తో వాహనాల తనిఖీలు చేపడుతుండగా రాత్రి సమయంలో మహేంద్ర సుప్రో వాహనంలో సుమారు 1 లక్షల 95 వేల రూపాయల అక్రమ మద్యం బోటెల్స్ (1632 180ml మరియు 120 750ml బీర్స్) ఇచ్చాపురం రూరల్ మండలం, కొఠారి గ్రామం, ఓ వైన్ షాప్ నుంచి బాబూరావు అనే వ్యక్తి కోనుగోలు చేసి మద్యం అక్రమంగా తరిలిస్తుండుగా తిప్పనపుట్టిగా జంక్షన్ వద్ద పట్టుకొని అక్రమ మద్యం మరియు వాహనాన్ని స్వాదీనం చేసుకుని ఇద్దరు వ్యక్తలను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టారు.



## కేంద్ర బడ్జెట్లో కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం




**వరంగల్, మహా;** 2025 26సంవత్సరానికి సంబంధించి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం జరిగిందని సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి అభిప్రాయపడ్డారు. జిల్లా కేంద్రంలోని తమ్మెరభవన్ శివనగర్ లో జరిగిన ఏఐటియుసి వరంగల్ జిల్లా సమితి సమావేశం జిల్లా అధ్యక్షుడు కందిక చెన్నకేశవులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి మాట్లాడుతూ గతంతో పోలిస్తే కార్మిక వర్గానికి బడ్జెట్లో చాలా తక్కువ స్థాయిలో కేటాయింపులు జరిగాయి అన్నారు. గతంలో కార్మిక సంక్షేమం కొరకు వివిధ స్కీముల ద్వారా 56 వేల కోట్ల రూపాయలు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం కేవలం 20436 కోట్ల రూపాయల మాత్రమే విడుదల చేసిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వివిధ స్కీముల ద్వారా 49 వేల కోట్ల రూపాయల మాత్రమే కేటాయించిందని తద్వారా 7000 కోట్ల రూపాయలు తగ్గాయన్నారు. కేటాయింపులు చేసినప్పటికీని విడుదల చేయటంలో తీవ్ర జాప్యాన్ని ప్రదర్శిస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దండు లక్ష్మణ్ జిల్లా ఆఫీస్ బెరర్స్ దమెర కృష్ణ.యం .గోవర్ధన్.గుండె బద్రి.యండి.యకుబ్.బోట్ల శ్రీనివాస్. రవి.జిల్లా సమితి సభ్యులు.సురాసి రాజ్ ముకుందం.యం.శంకర్. యండి. అక్బర్ .నల్లతీగల కుమార్ .విక్టోరియా. సుమలత,తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో 2025 సాంస్కృతిక సమ్మేళనం

- ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే రంగారెడ్డి
- సాంస్కృతిక కళలతో విద్యార్థులు
- విద్యాలయ విద్యార్థులకు సహకారం ఎమ్మెల్యే



**మంచాల, ఫిబ్రవరి 13 మహా:** కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ఆధ్వర్యంలో 2025 సాంస్కృతిక సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. మంచాల మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ ఎస్ఓ, శ్రీలత రెడ్డి ఆధ్వర్యంలో 2025 సంవత్సరానికి గాను నిర్వహించిన కార్యక్రమంలో లంబాడి, గిరిజన సంస్కృతి కళా నృత్యాలతో విద్యార్థులు ప్రదర్శించి అలరించారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనను వీక్షించిన ఎమ్మెల్యే వారిని అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... విద్యార్థులు విద్యతోపాటు, సంస్కృతిక కార్యక్రమాల్లో రాణించాలని అన్నారు. విద్యార్థులు పాఠశాల విద్యతోనే మీ భవిష్యత్తును మార్చుకునే ప్రయత్నం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. అన్ని రంగాలలో నైపుణ్యం సాధించేలా విద్యను అభ్యసించాలని తెలిపారు. విద్యార్థులు ఎన్నో శిఖరాలను అవరోధించాలని ఎమ్మెల్యే కోరారు. పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందని, వారి సమస్యలను పరిష్కరించే విధంగా మేము కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ ఆవరణంలో నూతనంగా నిర్మించే నూతన భవనాన్ని అత్యుత్తమ ఆధునిక వసతులతో నిర్మించాలని, సంబంధిత అధికారులకు సూచించారు. సేవాలాల్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. విద్యాలయ ఎస్ఓ, శ్రీలత రెడ్డి మాట్లాడుతూ... కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులు విద్యలో, సంస్కృతిక కళలో మంచి ప్రావీణ్యం పొంది ఉన్నారని కొని ఆడారు. ఈ విద్యాలయంలో చదివిన విద్యార్థులు మంచి ఉద్యోగాలలో స్థిరపడి ఉన్నారని అన్నారు. పాఠశాలలో మంచి నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయురాలు ఉన్నారని, ఎప్పటికప్పుడు విద్యార్థుల యొక్క ప్రోగ్రెస్ ను సమీక్షిస్తూ వాళ్ళ యొక్క భవిష్యత్తును తీర్చిదిద్దే విధంగా విద్య బోధనలు చేయడం జరుగుతుందని తెలిపారు. పాఠశాల సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థులు నృత్య కళలతో మంచి ప్రదర్శన ఇవ్వడం జరిగిందని వారిని అభినందిస్తున్నాను తెలిపారు. ఇప్పటివరకు విద్యాలయానికి తమ వంతు కృషిగా ఉన్నతాధికారులు సహకరించడం వల్ల ఇంతటి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఏఎంసీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, ఉన్నత విద్యాధికారులు, ఎంపీడీవో, ఎంఈఓ రాందాస్, కేజీబీవీ ఉపాధ్యాయులు, ముత్యాల రాజశేఖర్ రావు, మాజీ ఎంపీపీ జయమ్మ, మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.



## మేడారం జాతరలో దొంగల చేతివాటం



**తాడ్వాయి, మహా :** మినీ మేడారం జాతరకు వచ్చే భక్తులను టార్గెట్ చేసుకొని దొంగలు చేతివాటం చూపిస్తున్నారు. గురువారం అమ్మవార్లను దర్శించుకునేందుకు క్యూలైన్లో నిలబడి ఉన్న వృద్ధురాలు మెడ నుండి బంగారాన్ని అపహరించిన సంఘటన చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం రోల్లకల్లు గ్రామానికి చెందిన సొల్తీ పుష్మమ్మ కుటుంబ సమేతంగా అమ్మవార్ల దర్శనానికి క్యూలైన్లో నిలుచున్నారు. ఈ క్రమంలో వెనుక నుండి మెడలోని 4 తులాల పుస్తెలతాడు కత్తిరించి దొంగలు దొంగతనానికి పాల్పడ్డారు. వెంటనే అప్రమత్తమైన పుష్మమ్మ దొంగను పట్టుకోగా మరొక వ్యక్తి వచ్చి బలవంతంగా విడిపించడంతో దొంగలు పారిపోయారు. అయితే అక్కడే గద్దెలపై విధులు నిర్వహిస్తున్న సిసిఎస్ క్రైమ్ బ్రాంచ్ కానిస్టేబుల్ గాలి రాజ్ కుమార్, మధులు అప్రమత్తమై దొంగను పట్టుకుని పోలీస్ కంట్రోల్ రూమ్ కి తరలించారు. పుష్పమ్మ మెడలో ఉన్న 4 తులాల మంగళసూత్రం పోలీసు ఉన్నాతాధికారుల చేతుల మీదుగా కుటుంబ సభ్యుల ముందు అందించారు. విధి నిర్వహణలో చాకచక్యంగా వ్యవహరించి దొంగలను పట్టుకున్న కానిస్టేబుల్ రాజ్ కుమార్, మదులను ఉన్నతాధికారులు అభినందించారు.




# ట్రాయ్ కొత్త రూల్స్..

## ఉల్లంఘిస్తే రూ.10 లక్షల వరకు ఫైన్

మొబైల్ యూజర్లు స్పామ్ కాల్స్, మెసేజ్‌లతో విసుగెత్తిపోతున్నారు. దీనికి చరమగీతం పాడటానికి, టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (TRAI) నిబంధనలను మరింత కఠినతరం చేసింది. టెలికాం కమర్షియల్ కమ్యూనికేషన్స్ కస్టమర్ ప్రిఫరెన్స్ రెగ్యులేషన్స్ (TCCCPR) నియమాల ప్రకారం.. టెల్కోలు స్పామ్ కాల్‌లపై ఫిర్యాదులను స్వీకరించాలి. ఫిర్యాదులను స్వీకరించిన తరువాత టెలిమార్కెటర్లపై వేగంగా (ఐదు రోజుల్లోపు) చర్య తీసుకోవాలి. ఈ నిబంధనలను అమలు చేయడంలో విఫలమైతే టెలికాం ఆపరేటర్లు భారీ జరిమానా చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించింది. నియమాలను అమలు చేయడంలో విఫలమైతే.. మొదటిసారి రూ. 2 లక్షల జరిమానా, రెండోసారి మళ్ళీ పునరావృతమైతే.. రూ. 5 లక్షలు, ఆపై ఉల్లంఘనలకు రూ. 10 లక్షల జరిమానా విధించనున్నట్లు ట్రాయ్ స్పష్టం చేసింది. కొత్త నియమాలు 30 నుంచి 60 రోజుల్లో రెండు దశల్లో అమలు చేయాలని ఆదేశించింది. మొబైల్ యూజర్లు స్పామ్ కాల్స్ లేదా ఫేక్ మెసేజ్‌లను నిజమని నమ్మితే.. ఆర్థికంగా నష్టం చూడాల్సి వస్తుంది. అంతే కాకుండా వ్యక్తిగత సమాచారం కూడా గుర్తు తెలియని వ్యక్తుల చేతుల్లోకి వెళ్ళిపోతుంది. కాబట్టి ఇలాంటి కాల్స్, మెసేజ్‌ల పట్ల మొబైల్ యూజర్లు కూడా చాలా జాగ్రత్తగా ఉండాలి.

### స్పామ్ కాల్స్‌కు చెక్ పెట్టడానికి యాప్

భారతదేశంలో కమ్యూనికేషన్ నిబంధనలను పర్యవేక్షించే 'ట్రాయ్' వినియోగదారులకు విసుగు తెప్పించే కాల్స్, మెసేజస్ వంటి వాటిని నిరోధించుకోవడానికి లేదా పరిష్కరించడాని 'డు నాట్ డిస్టర్బ్' (DND) యాప్ డెవలప్ చేసింది. దీనిని ఉపయోగించి స్పామ్ కాల్స్, మెసేజస్ నుంచి యూజర్లు బయటపడవచ్చు.

### డు నాట్ డిస్టర్బ్ యాప్ ఎలా ఉపయోగించాలి

- గూగుల్ ప్లే స్టోర్‌లో TRAI DND 3.0 యాప్ సర్చ్ చేసి ఇన్‌స్టాల్ చేసుకోవాలి.
- డౌన్‌లోడ్ పూర్తయిన తరువాత యాప్ ఓపెన్ చేసి.. OTP వెరిఫికేషన్ పూర్తి చేసి సైన్ ఇన్ చేసుకోవాలి.
- సైన్ ఇన్ పూర్తి చేసుకున్న తరువాత అవాంఛిత కాల్స్, టెక్స్ట్‌లను బ్లాక్ చేయడానికి మీ మొబైల్ నెంబర్ 'డు నాట్ డిస్టర్బ్' జాబితాకు యాడ్ అవుతుంది.
- యాప్ డౌన్‌లోడ్ చేసుకున్న తరువాత కూడా మీకు స్పామ్ కాల్స్ వస్తున్నట్లతే.. తప్పకుండా టెలికామ్ సర్వీస్ ప్రొవైడర్ వారికి కంప్లైంట్ చేయాలి.

# ఐఫోన్ కొనడానికి ఇదే మంచి సమయం

## భారీగా తగ్గిన ధరలు




ప్రేమికుల రోజును పురస్కరించుకుని ఫ్లిప్‌కార్ట్ తన 'వాలెంటైన్స్ డే సేల్ 2025'ని ప్రారంభించింది. ఇందులో యాపిల్ ఐఫోన్‌ల మీద గొప్ప డిస్కౌంట్స్ ప్రకటించింది. ఫిబ్రవరి 7 నుంచి మొదలైన ఈ సేల్స్ 14 వరకు కొనసాగుతుంది. ఫ్లిప్‌కార్ట్ వాలెంటైన్స్ డే సేల్ 2025లో.. డిస్కౌంట్స్ లభిస్తున్న ఐఫోన్‌లలో.. ఐఫోన్ 16, ఐఫోన్ 16 ప్లస్, ఐఫోన్ 15, ఐఫోన్ 15 ప్లస్, ఐఫోన్ 14 వంటివి ఉన్నాయి. ఐఫోన్ 16 ప్లస్ ఇప్పుడు రూ. 11,000 తగ్గింపుతో.. రూ. 78,999 వద్ద లభిస్తుంది. ఇది కాకుండా బ్యాంక్ ఆఫ్ బరోడా క్రెడిట్ కార్డ్ హోల్డర్లు రూ. 5,000 అదనపు తగ్గింపును కూడా పొందవచ్చు. అంటే రూ. 74000కు లభిస్తుంది. పాత ఫోన్ ఎక్స్ఛేంజ్ చేయడం ద్వారా ఇంకా తగ్గింపు లభిస్తుంది. ఐఫోన్ 15 ధర రూ.64,999 నుంచి ప్రారంభమవుతుంది.. ఐఫోన్ 15 ప్లస్ రూ.68,999 కు లభిస్తుంది. ఐఫోన్ 14 మోడల్ రూ.53,999 ధరకు లభిస్తుంది. కేవలం ఫ్లిప్‌కార్ట్ మాత్రమే కాకుండా.. వివిధ ఈ కామర్స్ వెబ్‌సైట్‌లు కూడా కొన్ని ప్రత్యేకమైన ఉత్పత్తుల మీద మంచి ఆఫర్స్ అందిస్తాయి. ఇందులో కేవలం మొబైల్ ఫోన్స్ మాత్రమే కాకుండా.. ఇతర ఎలక్ట్రానిక్స్, బట్టలు, ఇతర వస్తువులు ఉంటాయి.

# మళ్ళీ నష్టాల్లోనే ముగిసిన స్టాక్ మార్కెట్లు



గురువారం ఉదయం లాభాల బాటపట్టిన దేశీయ స్టాక్ మార్కెట్లు.. ట్రేడింగ్ ముగిసే సమయానికి నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 32.11 పాయింట్లు లేదా 0.042 శాతం నష్టంతో 76,138.97 వద్ద, నిఫ్టీ 13.85 పాయింట్లు లేదా 0.060 శాతం నష్టంతో 23,031.40 వద్ద నిలిచాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, సన్ ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీస్, టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్, సిప్లా వంటి కంపెనీలు టాప్ గెయినర్స్ జాబితాలో చేరాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్, హీరో మోటోకార్ప్, ఇన్ఫోసిస్, ఆయిల్ అండ్ న్యాచురల్ గ్యాస్ కార్పొరేషన్ (ONGC) కంపెనీలు నష్టాలను చవిచూశాయి.

# ఆది వాణి ఏఐతో భాష పదిలం



దేశవ్యాప్తంగా గిరిజన తెగల భాషా వారసత్వాన్ని పెంపొందించడానికి, దాన్ని పరిరక్షించడానికి భారత ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతోంది. భాషాపరమైన అంతరాన్ని పూడ్చే ప్రయత్నంలో భాగంగా భిలి, ముండారి, సంతాలి, గోండితో సహా అనేక దేశీయ గిరిజన భాషల్లో అనువాదం, అభ్యాసం కోసం కృత్రిమ మేధ ఆధారిత అప్లికేషన్ 'ఆది వాణి'ని కేంద్రం ఆవిష్కరించనుంది. ఆది వాణిని అభివృద్ధి చేయడానికి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వంటి ప్రముఖ సంస్థల సాయం తీసుకుంటున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. గిరిజన భాషల్లో ప్రత్యేకత కలిగిన భాషావేత్తలు, పరిశోధకుల సహకారం కోరినట్లు చెప్పాయి. అనువాదం, విద్యా ప్రయోజనాల కోసం ఒక శక్తివంతమైన సాధనంగా ఉపయోగపడేలా ఈ యాప్‌ను రూపొందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. గిరిజన విద్యార్థులు వారి మాతృభాషలో చదువు నేర్చుకోవడానికి ఇది ఎంతో సహాయపడుతుందని చెప్పారు. అదే సమయంలో అంతరించిపోతున్న కొన్ని అరుదైన భాషలను కాపాడుకునేందుకు తోడ్పడుతుందని పేర్కొన్నారు.

### భాష పరిరక్షణకు..

భారతదేశంలో 700కి పైగా విభిన్న గిరిజన సమాజాలున్నాయి. ప్రతి ఒక్కటి దాని సొంత ప్రత్యేకమైన భాష, మాండలికాలు, సంప్రదాయాలను కలిగి ఉంది. కారణాలు ఏవైనా ఈ భాషల్లో అనేకం అంతరించిపోతున్నాయి. కొన్ని తెగలు వారి భాషా గుర్తింపునే కోల్పోతున్నాయి. ఆది వాణితో ఈ సమస్యను కొంతవరకు పరిష్కరించే అవకాశం ఉన్నట్లు నిపుణులు అంచనా వేస్తున్నారు. భాషలను పరిరక్షించడమే కాకుండా దైనందిన జీవితంలో దీన్ని చురుగ్గా ఉపయోగించే వాతావరణాన్ని సృష్టించాలని కేంద్రం భావిస్తోంది.

### విద్యార్థులకు ఎంతో మేలు..

ఆది వాణి యాప్‌లో గిరిజన భాషా అనువాదాలను అందించనున్నారు. దీని ద్వారా విద్యార్థులు ఏ భాషలో కంటెంట్ ఇచ్చినా అది తాము కోరుకున్న గిరిజన భాషలోకి మారుతుంది. తమ మాతృభాషలో పాఠ్యపుస్తకాలు, ఆడియో, విజువల్ కంటెంట్ పాఠాలను యాక్సెస్ చేసుకోవచ్చు. ఈ ప్రయత్నం వల్ల విద్యార్థులకు కష్టంగా ఉండే గణితం, సైన్స్, చరిత్ర వంటి సబ్జెక్టులను అర్థం చేసుకోవడానికి, అందులో రాణించడానికి వీలవుతుంది.

# దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL

# కమల్ హాసన్‌తో డీసీఎం భేటీ!



**చెన్నై :** మక్కల్ నీది మయ్యం అధ్యక్షుడు, ప్రముఖ నటుడు కమల్ హాసన్ కు రాజ్యసభ సీటు దాదాపూ ఖరారైనట్లే తెలుస్తోంది. అందుకు ఊతం ఇచ్చేలా తమిళనాడు అధికార పార్టీ డీఎంకే నేత, డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ గురువారం కమలహాసన్‌తో భేటీ అయ్యారు. తమిళనాడులో అధికార పార్టీ డీఎంకే కమల్ హాసన్‌ను రాజ్యసభకు నామినేట్ చేయనుందంటూ స్థానిక మీడియాలో కథనాలు వెలువడ్డాయి. బుధవారం కమల్ హాసన్ నివాసానికి రాష్ట్రమంత్రి పీకే శేఖర్ బాబు వెళ్లారు. ఆ భేటీని ఎంఎన్‌ఎం పార్టీ ఎక్స్ వేదికగా ప్రస్తావించింది. దీంతో రాజ్యసభకు కమల్ హాసన్ ప్రచారం జోరందుకుంది. ఈ తరుణంలో కమల్ హాసన్‌తో ఉదయనిధి స్టాలిన్ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. కమల్‌తో భేటీ అనంతరం, ఉదయనిధి స్టాలిన్ ఎక్స్ వేదికగా స్పందించారు. 'మేం ఈరోజు మక్కల్ నీది మయ్యం నాయకుడు కమల్ హాసన్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశాం. మమ్మల్ని హృదయపూర్వకంగా స్వాగతించినందుకు, రాజకీయాలు, సినిమాతో పాటు వివిధ రంగాలపై అభిప్రాయాలను పంచుకున్నందుకు నా కృతజ్ఞతలు' అని ట్వీట్‌లో పేర్కొన్నారు. 2024లో తమ ఎన్నికల ఒప్పందంలో భాగంగా హాసన్‌కు రాజ్యసభ సీటు ఇస్తామని డీఎంకే హామీ ఇచ్చినట్లు సమాచారం. మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎం) లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయలేదు. కానీ తమిళనాడులో డీఎంకే నేతృత్వంలోని ఇండియా కూటమికి మద్దతు ఇచ్చింది. గతేడాది మార్చిలో కమల్ హాసన్ డీఎంకే ప్రధాన కార్యాలయం అన్నా అరివాలయంను సందర్శించారు. అక్కడ డీఎంకే అధ్యక్షుడు, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌తో ఒప్పందంపై సంతకం చేశారు. డీఎంకే నేతృత్వంలోని కూటమితో పొత్తు పెట్టుకోవాలనే తన నిర్ణయం వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాల కంటే జాతీయ ప్రయోజనాల దృష్ట్యానే జరిగిందని కమల్ హాసన్ స్పష్టం చేశారు. 'నేను ఈ ఎన్నికల్లో పోటీ చేయబోవడం లేదు. కానీ ఈ ఇండియా కూటమికి మా పూర్తి మద్దతు ఉంటుంది. ఎందుకంటే ఇది ఒక పదవి కోసం కాదు, దేశం కోసం' అని ఆ సమయంలో వ్యాఖ్యానించారు. ఒప్పందం ప్రకారం, తమిళనాడు, పుదుచ్చేరిలో డీఎంకే నేతృత్వంలోని కూటమి తరపున లోక్‌సభ ఎన్నికలకు కమల్ హాసన్ ప్రచారం చేశారు. ప్రతిగా 2025లో డీఎంకే కోటా నుండి రాజ్యసభ నామినేట్ చేయనుంది. డీఎంకే, ఏఐఏడీఎంకే, పీఎంకే సభ్యులతో సహా కనీసం ఆరుగురు రాజ్యసభ ఎంపీల పదవీకాలం జూన్ 2025 నాటికి ముగియనుంది. అందుకే డీఎంకే పార్టీ ఇప్పుడు కమల్ హాసన్‌ను రాజ్యసభకు నామినేట్ చేసేందుకు సిద్ధమైంది.



# మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన

**ఢిల్లీ:** మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధిస్తూ కేంద్ర హోంశాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. గవర్నర్ నివేదిక ఆధారంగా రాష్ట్రపతి పాలనకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నెల తొమ్మిదిన ముఖ్యమంత్రి పదవికి బీరెన్ సింగ్ రాజీనామా చేయడంతో కేంద్రం.. రాష్ట్రపతి పాలన విధించింది మణిపూర్‌లో గిరిజన జాతుల మధ్య హింస నేపథ్యంలో శాంతిభద్రతలు దిగజారాయి. దీంతో రాజకీయంగా అనిశ్చితి ఏర్పడింది. రెండు జాతుల మధ్య రేగిన వైరం.. ఎంతటి హింసకు దారి తీసిందో తెలిసిందే.. ఇప్పటికీ ఇదే విషయంలో మణిపూర్ రగులుతూనే ఉంది. ఈ హింసకు మూల కారణమైన కుకీ, మైతేయ్ తెగల మధ్య వైరం ఇప్పుడు యావత్ ప్రపంచం దృష్టి నిలిపేలా చేసింది. అయితే, ఈ అల్లర్ల వెనుక బీరేన్ సింగ్ ఉన్నారనే ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. ఎట్టకేలకు మణిపూర్ ముఖ్యమంత్రి ఎన్. బీరేన్ సింగ్ తన పదవికి రాజీనామా చేశారు. దాదాపు రెండేళ్లనాడు హత్యలూ, అత్యాచారాలూ, గృహదహనాలతో అట్టుడికి ప్రపంచవ్యాప్తంగా మన దేశ పరువు ప్రతిష్ఠలను మంటగలిపిన ఆ రాష్ట్రం ఇప్పటికీ పూర్తిగా కోలుకోలేదు. 2023 మే 3న రాష్ట్రంలో ప్రధాన తెగలైన మెయితీలకూ, కుకీలకూ మధ్య రాజుకున్న ఘర్షణలు చూస్తుండ గానే కార్చిచ్చులా వ్యాపించగా అధికారిక లెక్కల ప్రకారమే 260 మంది ప్రాణాలు కోల్పోయారు. 60,000 మంది ఇప్పటికీ తమ స్వస్థలాలకు వెళ్లలేక సహాయ శిబిరాల్లో బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. భద్రతా బలగాల పహారా కొనసాగుతున్నా మెయితీలు, కుకీలు ఒకరి ప్రాబల్య ప్రాంతాల్లోకి మరొకరు ప్రవేశించే సాహసం చేయటం లేదు. అందువల్ల నిరుపేదల జీవనోపాధి తీవ్రంగా దెబ్బతింది. మణిపూర్ హింసాకాండ సాధారణమైనది కాదు. అనేకచోట్ల మహిళలను వివస్త్రలను చేసి, వారిపై అత్యాచారాలకు పాల్పడిన ఉదంతాలు దిగ్భ్రాంతికి గురిచేశాయి.

# ఢిల్లీలో కరెంట్ కష్టాలు..

## ప్రజలు ఇన్వెర్టర్లు కొంటున్నారు



**న్యూఢిల్లీ:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. మొత్తం 70 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో బీజేపీ 48 స్థానాలో అధికారాన్ని చేజిక్కించుకుంది. ఇక ఆప్ 22 స్థానాలతో ప్రతిపక్ష పాత్రకే పరిమితమైంది. ఢిల్లీలో అప్పుడే కరెంట్ కష్టాల్లో మొదలయ్యాయంటూ ఆప్ నేత, మాజీ ముఖ్యమంత్రి అతిషి ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన మూడు రోజుల్లోనే ఢిల్లీలో కరెంట్ కష్టాలు ఆరంభం అయ్యాయంటూ సెటైర్లు వేశారు. బీజేపీకి ఎలా పరిపాలించాలో తెలియడం లేదు. ప్రధానంగా పరిస్థితిని బట్టి కరెంట్ సదుపాయాన్ని ప్రజలకు పూర్తి స్థాయిలో ఇవ్వడంలో బీజేపీ అప్పుడే విఫలమైంది. దీనిపై నాకు ఇప్పటికే చాలా ఫిర్యాదులొచ్చాయి. చాలా ఏరియాల నుంచి పలు ఫిర్యాదులు నా దృష్టికి వచ్చాయి. ప్రజలు అప్పుడే కరెంట్ ఉంటుందనే నమ్మకం కోల్పోయారు. వారు ఇన్వెర్టర్లు కొనుగోలు చేయడం ఇప్పటికే ఆరంభించారు. . ఢిల్లీని యూపీ తరహాలో మార్చబోతున్నారు అనడానికి ఇదే ఉదాహరణ' అని ఆమె విమర్శించారు. ఢిల్లీలో అధికారం చేజిక్కించుకున్న బీజేపీ.. ఇంకా అక్కడ ముఖ్యమంత్రి అభ్యర్థిని ఎంపిక చేయలేదు. ప్రధాని మోదీ అమెరికా పర్యటన అనంతరం ఢిల్లీ సీఎంను ప్రకటించే అవకాశం ఉంది. ఢిల్లీ సీఎంగా బీజేపీ ఇంకా ఎంపిక చేయకుండానే, పూర్తి స్థాయి పరిపాలన బాధ్యతలు తీసుకోకుండానే ఆప్ విమర్శలు చేయడాన్ని కూడా పలువురు తప్పుబడుతున్నారు.

# అప్పుల కుప్పగా తెలంగాణ

## పార్లమెంట్‌లో నిర్మలా సీతారామన్




**ఢిల్లీ:** తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ మిగులు బడ్జెట్ రాష్ట్రం .. ఇప్పుడు అప్పుల కుప్పగా మార్చారు' అని రాజ్యసభలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా మాట్లాడారు. నిర్మల సీతారామన్ ఇంకా ఏమన్నారంటే? 'ఏపీ విభజన సమయంలో తెలంగాణ మిగులు బడ్జెట్ రాష్ట్రంగా ఉంది. కానీ ఇప్పుడు అది అప్పుల కుప్పగా తయారైంది. నేను ఏ పార్టీని తప్పుబట్టడం లేదు. ఇందిరాగాంధీ గెలిచిన మెదక్ నియోజకవర్గంలో తొలుత రైల్వే స్టేషన్‌ను మోదీ ప్రభుత్వమే ఏర్పాటు చేసింది. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని పునరుద్ధరించింది మోదీ ప్రభుత్వమే. ఎరువుల ఉత్పత్తిలో రికార్డు స్థాయిలో 12.7 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యాన్ని పెంచాం. నిజామాబాదులో పసుపు బోర్డు ఏర్పాటు చేసిన ఘనత ప్రధానిదే. అత్యద్భుతమైన పసుపు పండే ప్రాంతం నిజామాబాద్. తెలంగాణకు చేయూత అందించేందుకు కేంద్ర ప్రభుత్వం జహీరాబాద్‌లో పారిశ్రామిక కారిడార్‌ను ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకుంది. వరంగల్‌లో పీఎం మిత్ర కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు, సమ్మక్క సారక్క గిరిజన విశ్వవిద్యాలయం, బీబీనగర్‌లో ఎయిమ్స్, 2605 కిలోమీటర్ల జాతీయ రహదారుల నిర్మాణం, భారత్ మాల కింద నాలుగు గ్రీన్ కారిడార్లు, రైల్వేల అభివృద్ధి కోసం తెలంగాణకు రూ.5337 కోట్ల బడ్జెట్ కేటాయింపు, ఏరుపాలెం నంబూరు మధ్య , మల్కాన్ గిరి పాండురంగాపురం మధ్య 753 కిలోమీటర్ల మేర కొత్త రైల్వే ట్రాక్ నిర్మాణం,ఐదు కొత్త వందేభారత్ ట్రైన్ల కేటాయింపు, 40రైల్వే స్టేషన్స్ రీడెవలప్, పీఎం ఆవాస్ అర్బన్ కింద రెండు లక్షల ఇళ్ల నిర్మాణం స్వచ్ఛ భారత్ మిషన్ కింద 31 లక్షల టాయిలెట్ల నిర్మాణం, జల్‌జీవన్ మిషన్ కింద 38 లక్షల నల్ల కనెక్షన్లు, 82 లక్షల ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డుల మంజూరు, 199 జనఔషధి కేంద్రాలను ఏర్పాటు..ఇలా చెప్పుకుంటూ పోతే అనే అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాము' అని వ్యాఖ్యానించారు.

# ప్రభాస్‌తో కలిసి నటించాలనుకుంటున్నారా?..

ప్రభాస్ ని చూస్తే చాలు అనుకునేవాళ్లు చాలా మంది ఉన్నారు. ఆయనతో ఒక సెల్ఫీ దిగితే చాలు..ఇంకేం వద్దు అనుకునే ఫ్యాన్స్ కూడా ఉన్నారు. అలాంటిది ప్రభాస్‌తో కలిసి నటించే చాన్స్ వస్తుందంటే.. ఎవరైనా ఊరుకుంటారా? అసలు అలాంటి అవకాశం వస్తుందని కూడా ఊహించరు కదా? ఇప్పుడు అలాంటి గొప్ప అవకాశాన్ని కల్పించేందుకు ముందుకు వచ్చింది 'స్పిరిట్'యూనిట్. ప్రభాస్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి 'యానిమల్''ఫేం సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు శర వేగంగా జరుగుతున్నాయి. ఈ సినిమా రెగ్యులర్ షూట్‌ను మార్చ్ లో ప్రారంభించాలని యూనిట్ ప్లాన్ చేస్తోందని సమాచారం. ప్రభాస్ తన కెరీర్ తొలిసారిగా పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించబోతున్నారు. ఈ సినిమాలో హీరోయిన్‌గా మృణాల్ ఠాకూర్, ఆలియా భట్, రష్మికా మందన్నా..తదితర స్టార్ హీరోయిన్ ల పేర్లు తెరపైకి వస్తున్నాయి. అయితే.. వారితో ఎవరూ కూడా ఫైనలేజ్ కాలేదట. ఇదిలా ఉంటే.. ఈ సినిమా లో కలిసి నటించే సువార్ణావకాశాన్ని కల్పించింది నిర్మాణ సంస్థ భద్రకాళి పిక్చర్స్. 'స్పిరిట్' కోసం నటీనటులు కావాలంటూ సోషల్ మీడియా వేదికగా ఓ ప్రకటన విడుదల చేసింది. వయసుతో సంబంధం లేకుండా ఆసక్తి ఉన్న పురుషులు, స్త్రీలు అంతా తమ ప్రొఫైల్ పంపించాల్సిందిగా కోరింది. అయితే ఇక్కడ ఓ చిన్న కండీషన్ కూడా పెట్టింది. గతంలో ఫిలిం లేదా థియేటర్ బ్యాగ్రౌండ్ ఉన్నవాళ్లు మాత్రమే ఇందుకు అర్హులని ప్రకటించింది. అయితే ఇందుకు 2 ఫొటోలు, 2 నిమిషాల వీడియో రికార్డ్ చేసి..spirit.bhadrakalipichtures@gmial.com పంపించాలని ప్రకటించారు. ఆసక్తి గలవారు ఓ వీడియో రికార్డ్ చేసి, ఈ ఈమెయిల్ కు పంపించాలని ప్రకటించారు. ఈ మేరకు 'కాస్టింగ్ కాల్' అంటూ సోషల్ మీడియాలో ఓ పోస్టర్ షేర్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్టు నెట్టింట్లో వైరల్ గా మారింది. కాగా, ప్రభాస్ ప్రస్తుతం ఫౌజీ సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో అనుపమ్ ఖేర్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమా పూర్తి అయినా తరువాత 'స్పిరిట్ 'సినిమా షూటింగ్ లో పాల్గొన అవకాశముంది.





## దివి నుంచి దిగివచ్చిన తెలుగు అందం..


**కళ్లు చెదిరిపోయే అందాలతో బిగ్‌బాస్ దివి**

### మూడు లగ్జరీ ఫ్లాట్స్ కొన్న

# బిగ్‌బాస్ విన్నర్

### ధర ఎన్ని కోట్లంటే?

గౌహర్ ఖాన్.. బాలీవుడ్‌లో ఆమె పేరు చాలా పాపులర్. బిగ్‌బాస్ సీజన్ 7 విన్నర్, టీవీ స్టార్,మోడల్,హీరోయిన్ ఇలా పలు రంగాల్లో రాణించింది. అంతేకాదు మెగాస్టార్ చిరంజీవి నటించిన సూపర్ హిట్ సినిమా శంకర్ దాదా ఎంబీబీఎస్‌తో తెలుగు వారికి గౌహర్ ఖాన్ సుపరిచయమే. ఇందులో 'నాపేరే కాంచనమాల' అనే స్పెషల్ సాంగ్‌తో అభిమానులను ఓ రేంజ్‌లో అలరించింది. ఈ పాటతో తెలుగు కుర్రాళ్ల మనసులు కొల్లగొట్టింది బాలీవుడ్ భామ. అయితే ఈ బాలీవుడ్ బ్యూటీ ముంబయిలో ఖరీదైన అపార్ట్‌మెంట్స్‌ను కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. వర్సోవా ప్రాంతంలో దాదాపు రూ.10 కోట్లకు పైగా విలువ చేసే మూడు లగ్జరీ అపార్ట్‌మెంట్లను కొనుగోలు చేసింది. వీటిలో అత్యంత ఆధునాతన సౌకర్యాలు కలిగి ఉన్నాయి. ఈ నెలలోనే రిజిస్ట్రేషన్ కూడా పూర్తి చేసుకుంది. కాగా.. 2013లో బిగ్ బాస్ సీజన్ 7 టైటిల్ గెలిచిన గౌహర్ ఖాన్, మోడలింగ్‌తో పాటు హిందీ చిత్రాల్లో నటించింది. 18 ఏళ్ల వయసులో మోడల్‌గా కెరీర్ ఆరంభించిన గౌహర్‌ఖాన్ పలు అందాల పోటీల్లోనూ పాల్గొన్నారు. యాంకర్‌గా కెరీర్‌ను ఆరంభించిన ఆమె పలు సీరియల్స్‌లోనూ నటించారు. గేమ్, రాకెట్ సింగ్, ఫీవర్, బేగం జాన్ వంటి చిత్రాలతో పాటు తాండవ్ వెబ్ సిరీస్ ఆమెకు మంచి పేరును తెచ్చాయి. 2020లో ప్రముఖ కొరియోగ్రాఫర్ జైద్ దర్బార్(25)ను పెళ్లాడింది. ఆమె కంటే చిన్నవాడిని పెళ్లి చేసుకోవడంతో అప్పట్లో విమర్శలొచ్చాయి.





## కన్నప్ప కోసం ప్రభాస్, మోహన్‌లాల్ ఎంత తీసుకున్నారంటే..

మంచు విష్ణు హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'కన్నప్ప'(Kannappa). అక్షయ్ కుమార్, ప్రభాస్, మోహన్ లాల్ కీలక పాత్రలు పోషించిన ఈమూవీకి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఏప్రిల్ 25న ఈ మూవీని ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సినిమా ప్రమోషన్స్‌ని ముమ్మరం చేశారు మేకర్స్. ప్రతి సోమవారం ఈ చిత్రం నుంచి ఒక అప్‌డేట్ ఇస్తున్నారు. దీంతో పాటు మంచు విష్ణు వరుస ఇంటర్వ్యూలు ఇస్తున్నాడు. తాజాగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కన్నప్ప సినిమా గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. ఈ సినిమా కోసం ఏడేళ్లుగా పని చేస్తున్నామని, దాదాపు రూ. 140 కోట్ల బడ్జెట్ తో సినిమాను తెరకెక్కించామని చెప్పాడు. ఇందులో నటీనటులు పారితోషికాలతో కలిపి చూస్తే.. ఈ సినిమా బడ్జెట్ భారీగా పెరగాల్సింది. కానీ చాలా మంది నటీనటులు డబ్బులు తీసుకోకుండానే నటించారట. మోహన్ లాల్, ప్రభాస్ అయితే ఒక్క రూపాయి తీసుకోకుండానే నటించారట. ఈ విషయాన్ని మంచు విష్ణునే చెప్పారు. 'ఈ చిత్రంలో ప్రభాస్(Prabhas), మోహన్ లాల్(Mohanlal) పోషించిన పాత్రలు చాలా కీలకం. వాళ్లను కథ చెప్పగానే ఒప్పుకున్నారు.ఈ సినిమా కోసం వాళ్లిద్దరూ ఒక్క రూపాయి పారితోషికం కూడా తీసుకోలేదు. నాన్నగారిపై(మోహన్ బాబు)పై ఉన్న అభిమానంతో వారిద్దరు నటించారు. మోహన్‌లాల్ దగ్గరకు వెళ్లి కథ చెప్పిన తర్వాత పారితోషికం గురించి మీ మేనేజర్‌తో మాట్లాడమంటారా అని అడిగితే..'అప్పుడే అంత పెద్ద వాడివ య్యావా?' అన్నాడు. ఇక ప్రభాస్ నాకు మంచి స్నేహితుడు. అతని వల్ల నాకు స్నేహంపై నమ్మకం పెరిగింది. నా కోసం ప్రభాస్ ఇందులో నటించాడు. అలాగే అక్షయ్ కుమార్ పోషించిన పాత్ర కూడా కీలకమే. శివుని పాత్ర కోసం ఆయనను సంప్రదిస్తే.. రెండు సార్లు సున్నితంగా తిరస్కరించాడు. తర్వాత వేరే దర్శకుడితో చెప్పించి ఆయనను ఒప్పించాం. చాలా అద్భుతంగా నటించాడు' అని విష్ణు చెప్పుకొచ్చాడు. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద డా. మంచు మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ చిత్రంలో రుద్రగా ప్రభాస్, పార్వతీదేవిగా కాజల్ నటిస్తున్నారు. శివరాజ్‌కుమార్, ఆర్.శరత్‌కుమార్, బ్రహ్మానందం తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## క్రీడా వార్తలు | SPORTS NEWS



# క్రెడిట్ అతడికే ఇవ్వాలి..

## నా స్థానంలో ఎవరున్నా అంతే: రోహిత్ శర్మ

ఇంగ్లండ్‌తో మూడో వన్డేలో తాను అవుటైన తీరు పట్ల టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మస్పందించాడు. బౌలర్ అద్భుతమైన బంతిని సంధించాడని.. అది ఆడటం ఎవరితరం కాదంటూ తనను తాను సమర్థించుకున్నాడు. కాగా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ 2025కి ముందు భారత క్రికెట్ జట్టు అద్భుతమైన విజయం అందుకున్న విషయం తెలిసిందే. స్వదేశంలో ఇంగ్లండ్‌తో జరిగిన మూడు వన్డేల సిరీస్‌ను రోహిత్ సేన 30తో క్లీన్‌స్వీప్ చేసింది. తొలుత నాగ్‌పూర్‌లో బట్లర్ బృందాన్ని నాలుగు వికెట్ల తేడాతో ఓడించిన టీమిండియా.. కటక్‌లో జరిగిన రెండో వన్డేలోనూ నాలుగు వికెట్ల తేడాతో జయభేరి మోగించింది. ఈ మ్యాచ్‌తో ఫామ్‌లోకి వచ్చిన భారత ఓపెనర్, కెప్టెన్ రోహిత్ శర్మ.. విధ్వంసకర శతకం(119) బాది జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు.

**మార్క్‌వుడ్ సూపర్ డెలివరీ**

అయితే, అహ్మదాబాద్‌లో బుధవారం జరిగిన మ్యాచ్‌లో మాత్రం హిట్‌మ్యాన్ తేలిపోయాడు. రెండు బంతులు ఎదుర్కొని కేవలం ఒకే ఒక్క పరుగు చేసి పెవిలియన్ చేరాడు. ఇంగ్లండ్ పేసర్ మార్క్‌వుడ్ గంటకు దాదాపు 142 కిలోమీటర్ల వేగంతో సంధించిన బంతిని ఆడటం తప్ప రోహిత్ శర్మకు మరో ఆప్షన్ లేకపోయింది. ఈ క్రమంలో అవుట్ సైడ్ ఎడ్జ్ తీసుకున్న బంతిని వికెట్ కీపర్ ఫిలిప్ సాల్ట్ తన కుడివైపునకు డైవ్ చేసి మరీ ఒడిసిపట్టాడు. దీంతో రోహిత్ నిరాశగా వెనుదిరగాల్సి వచ్చింది. టాస్ ఓడిన టీమిండియా.. ఇలా ఆరంభంలోనే వికెట్ కోల్పోయినప్పటికీ భారీ స్కోరు చేయగలిగింది. ఓపెనర్ శుబ్‌మన్ గిల్(112) శతకంతో చెలరేగగా.. విరాట్ కోహ్లి(52), శ్రేయస్ అయ్యర్(78), కేఎల్ రాహుల్(40) రాణించడం వల్ల నిర్ణీత 50 ఓవర్లలో 356 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన ఇంగ్లండ్‌కు భారత బౌలర్లు చుక్కలు చూపించారు. వీరి దెబ్బకు 34.2 ఓవర్లలో 214 పరుగులు చేసి బట్లర్ బృందం ఆలౌట్ అయింది. ఫలితంగా 142 పరుగుల తేడాతో గెలిచిన భారత్ సిరీస్‌ను సంపూర్ణ విజయంతో ముగించింది.

**క్రెడిట్ మొత్తం బౌలర్‌కే ఇవ్వాలి**

ఈ నేపథ్యంలో విజయానంతరం రోహిత్ శర్మ మాట్లాడుతూ.. ''ఈ సిరీస్ సాగిన తీరుపట్ల ఎంతో సంతోషంగా ఉంది. సవాళ్లు ఉంటాయని ముందే తెలుసు. ఊహించనవి కూడా జరగడం సహజమే. నా విషయంలో క్రెడిట్ మొత్తం బౌలర్‌కే ఇవ్వాలి. బౌలర్‌గా నన్ను సవాల్ చేయడం అతడి కర్తవ్యం. బ్యాటర్‌గా బౌలర్‌ను ఎదుర్కోవడం నా పని. ఇక్కడ ఇద్దరం ఒకరితో ఒకరం పోటీ పడే క్రమంలో నేను ఆ బంతిని ఆడటంలో విఫలమయ్యాను. ఆ విషయం పక్కనపెడితే.. ఈ సిరీస్‌లో మా జట్టు ఆడిన తీరు పట్ల సంతృప్తిగా ఉన్నాను. అయితే, కొన్ని విషయాల్లో మాత్రం మా ఆట తీరును మెరుగుపరచుకోవాల్సి ఉంది.

### చాంపియన్ టీమ్

వాటి గురించి నేను ఇక్కడ వివరణ ఇస్తూ ఉండలేను. అయితే, జట్టుగా నిలకడైన ప్రదర్శన చేయడం పట్ల మాకు ఒక స్పష్టమైన అవగాహన ఉంది. చాంపియన్ టీమ్ రోజురోజుకూ మరింత మెరుగవ్వాలని ఆశించడం సహజమే కదా! మేమూ అంతే.. తమకు నచ్చిన విధంగా ఆడేలా మా ఆటగాళ్లకు పూర్తి స్వేచ్ఛనిస్తున్నాం. అందుకు వరల్డ్‌కప్(2023) చక్కటి ఉదాహరణ. అయితే, నాడు అనుకున్న ఫలితాన్ని రాబట్టలేకపోయాం. ఆటలో ఇవన్నీ భాగమే" అని చెప్పుకొచ్చాడు. కాగా ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌లో పరిపూర్ణ విజయం సాధించిన టీమిండియా తదుపరి చాంపియన్స్ ట్రోఫీ బరిలో దిగనుంది.




## మహాకుంభ్‌లో పుణ్య స్నానం చేసిన దిగ్గజ బౌలర్ అనిల్ కుంబ్లే

భారత దిగ్గజ స్పిన్నర్ అనిల్ కుంబ్లే, తన సతీమణి చేతనతో కలిసి ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమంలో పుణ్య స్నానం చేశారు. మాఘ పౌర్ణమి సందర్భంగా కుంబ్లే దంపతులు మహాకుంభ్ మేళాలో పాల్గొన్నారు. అమృత స్నానం ఆచరిస్తున్న దృశ్యంతో పాటు పౌర్ణమి చంద్రుడి ఫోటోను, బోటులో భార్య చేతనతో తీసుకున్న సెల్ఫీని కుంబ్లే ఎక్స్‌లో పోస్ట్ చేశాడు. ఇందుకు బ్లెస్డ్ అని క్యాప్షన్ పెట్టి, మహాకుంభ్, ప్రయాగ్‌రాజ్ హ్యాష్‌ట్యాగ్‌లను జోడించాడు. కాగా, బుధవారం మాఘ పౌర్ణమి కావడంతో మహాకుంభ్‌కు జనం పోటెత్తారు. నిన్న ఒక్క రోజే రెండు కోట్ల మందికి పైగా పుణ్య స్నానం చేసినట్లు అధికారులు తెలిపారు. మహాకుంభ్‌ను నిన్నటి వరకు దాదాపుగా 50 కోట్ల మంది దర్శించుకున్నట్లు ఉత్తర్‌ప్రదేశ్ డీజీపీ పేర్కొన్నారు. మహాకుంభ్‌కు లెక్కలేని సంఖ్యలో జనం పోటెత్తుతుండటంతో భారీగా ట్రాఫిక్ జామ్ అవుతుంది. దీంతో ప్రయాగ్‌రాజ్‌లోకి వాహనాల అనుమతిని నిషేధించారు. ఎక్కడో ఉన్న పార్కింగ్ స్థలం నుంచి ఘాట్ల వరకు జనం నడిచి వెళ్తున్నారు. అనిల్ కుంబ్లే విషయానికొస్తే.. 54 ఏళ్ల ఈ దిగ్గజ స్పిన్నర్ భారత్ తరపున 132 టెస్టులు, 271 వన్డేలు ఆడాడు. టెస్టుల్లో భారత్ తరపున అత్యధిక వికెట్లు తీసింది కుంబ్లేనే. టెస్టులు, వన్డేల్లో కలుపుకుని కుంబ్లే దాదాపుగా 1000 వికెట్లు తీశాడు. కుంబ్లేకు ఐపీఎల్‌లో కూడా ప్రవేశముంది. కుంబ్లే ఆర్సీబీ తరపున 200810 మధ్యలో 42 మ్యాచ్‌లు ఆడి 45 వికెట్లు పడగొట్టాడు. ఆటగాడిగా రిటైరైన అనంతరం కుంబ్లే టీమిండియా ప్రధాన కోచ్‌గా వ్యవహరించాడు. కుంబ్లే ఆధ్వర్యంలో టీమిండియా చారిత్రక విజయాలు సాధించింది. కుంబ్లే ప్రస్తుతం వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నాడు.

## ఛాంపియన్స్ ట్రోఫీ వార్మప్ మ్యాచ్‌ల షెడ్యూల్ విడుదల

ఛాంపియన్స్ ట్రోఫీ వార్మప్ మ్యాచ్‌ల షెడ్యూల్‌ను ఐసీసీ ఇవాళ (ఫిబ్రవరి 13) ప్రకటించింది. ఫిబ్రవరి 14 నుంచి 17 తేదీల మధ్యలో ఈ వార్మప్ మ్యాచ్‌లు జరుగుతాయి. పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, న్యూజిలాండ్, సౌతాఫ్రికా, బంగ్లాదేశ్ మాత్రమే ఈ వార్మప్ మ్యాచ్‌లు ఆడుతున్నాయి. బిజీ షెడ్యూల్ దృష్ట్యా భారత్ వార్మప్ మ్యాచ్‌లు ఆడటం లేదు. ఈ వార్మప్ మ్యాచ్‌ల కోసం పాకిస్తాన్ మూడు టీమ్‌లను ప్రకటించింది. ఫిబ్రవరి 14న జరిగే మ్యాచ్‌లో షాదాబ్ ఖాన్ నేతృత్వంలోనే పాకిస్తాన్ షహీన్స్ ఆఫ్ఘనిస్తాన్‌ను ఢీకొట్టనుంది. ఈ మ్యాచ్ లాహోర్‌లోని గడాఫీ స్టేడియంలో జరుగనుంది. ఫిబ్రవరి 16న జరిగే మ్యాచ్‌లో న్యూజిలాండ్, ఆఫ్ఘనిస్తాన్ జట్లు తలపడతాయి. ఈ మ్యాచ్ కరాచీలోని నేషనల్ స్టేడియంలో జరుగుతుంది. ఫిబ్రవరి 17న కరాచీలో జరిగే మ్యాచ్‌లో ముహమ్మద్ హురైరా నేతృత్వంలోని పాకిస్తాన్ షాహీన్స్ సౌతాఫ్రికాతో తలపడుతుంది. అదే రోజు దుబాయ్‌లో జరిగే మ్యాచ్‌లో మొహమ్మద్ హారీస్ సారథ్యంలోని పాకిస్తాన్ షాహీన్స్ న్యూజిలాండ్‌ను ఎదుర్కొంటుంది. ఈ నాలుగు వార్మప్ మ్యాచ్‌లు డే అండ్ నైట్ ఫార్మాట్‌లో జరుగుతాయి. ఛాంపియన్స్ ట్రోఫీ అసలు మ్యాచ్‌లు ఫిబ్రవరి 19న మొదలవుతాయి. ఈ మెగా టోర్నీ పాకిస్తాన్, దుబాయ్ వేదికలుగా జరుగనుంది. భారత్ ఆడే మ్యాచ్‌లన్నీ దుబాయ్‌లో జరుగనుండగా.. మిగతా మ్యాచ్‌లన్నీ పాకిస్తాన్‌లో జరుగుతాయి. టోర్నీ ఆరంభ మ్యాచ్‌లో పాకిస్తాన్, న్యూజిలాండ్ జట్లు తలపడతాయి. ఫిబ్రవరి 20న జరిగే మ్యాచ్‌లో బంగ్లాదేశ్.. భారత్‌ను ఢీకొంటుంది. ఫిబ్రవరి 23న భారత్, పాకిస్తాన్ మ్యాచ్ జరుగతుంది.






EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020,
PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com